

# శ్రీ పొట్టిశ్రీరాములు నెల్లూరు వార్త


## ఏడుగురు తహసీల్దార్ల బదిలీలు

**నెల్లూరు కలెక్టరేట్, అక్టోబరు 31 ప్రభాతవార్త** రెవెన్యూశాఖకు సంబంధించి పలువురు తహసీల్దార్లను బదిలీ చేయడంతోపాటు ఖాళీగా వున్న మండలాలకు తహసీల్దార్లను నియమిస్తూకలెక్టర్ కేవీఎన్చక్రధర్‌బాబు సోమవారం ఉత్తర్వులు జారీచేశారు. ఎమ్మెల్సీ ఎన్నికలు జరగనున్న నేపథ్యంలో అన్ని మండలాలలో తహసీల్దార్లను నియమించాలని ఎన్నికల కమీషన్ ఆదేశించిన నేపథ్యంలో ఈ ప్రక్రియ చేపట్టారు. లింగసముద్రం తహసీల్దార్‌గా పనిచేస్తున్న ఆర్.బ్రహ్మయ్యను కొండాపురం తహసీల్దార్‌గా..రాపూరు తహసీల్దార్ పద్మావతిని దుత్తలూరు, కలిగిరి తహసీల్దార్ టీవీఎంకృష్ణప్రసాద్‌ను కలెక్టరేట్‌లో నియమించారు. రాపూరు తహసీల్దార్‌గా శ్యామ్‌సుందర్‌రాజును రాపూరు తహసీల్దార్ సుధాకర్‌రావును లింగసముద్రం, ఏవీ.రమణరావును అనంతసాగరం, ఎన్.శ్రీనివాసులును దగదర్తి తహసీల్దార్‌గా నియమించారు.

## సర్దార్ వల్లభాయ్ పటేల్ జీవితం ఆదర్శనీయం



**నెల్లూరు కార్పొరేషన్, అక్టోబరు 31, ప్రభాతవార్త:** మాజీ ఉప ప్రధాని సర్దార్ వల్లభాయ్ పటేల్ జీవితం ప్రజలందరికీ ఆదర్శనీయమని, ఆయన జయంతిని జాతీయ ఐక్యతా దినోత్సవంగా జరుపుకోవడం అభినందనీయమని నగరపాలక సంస్థ మేయర్ పి.స్రవంతి తెలిపారు. సర్దార్ వల్లభాయ్ పటేల్ జయంతిని పురస్కరించుకుని జాతీయ ఐక్యతా దివస్ రన్‌ను సోమవారం ఉదయం స్థానిక కస్తూర్బా కళా క్షేత్రం నుంచి పటేల్ విగ్రహం వరకు నిర్వహించారు. ర్యాలీని ప్రారంభించిన అనంతరం మేయర్ మాట్లాడుతూ జాతీయ ఐక్యతా దినోత్సవాన్ని భారత ప్రథమ హోం శాఖ మంత్రి సర్దార్ వల్లభాయ్ పటేల్ జయంతి రోజైన అక్టోబరు 31న జరుపుకుంటున్నామని తెలిపారు. వివిధ సంస్థానాలు, రాజ్యాలుగా ఉన్న భారతదేశాన్ని ఐక్యం చేసి ప్రజలందరితో సోదరభావం పెంపొందించిన ఆదర్శవాది సర్దార్ వల్లభాయ్ పటేల్ అని కొనియాడారు. దేశ సార్వభౌమత్వం, ఐక్యతను పెంపొందదించేందుకు అన్ని పాఠశాలలు, కళాశాలల్లో విద్యార్థులతో జాతీయ ఐక్యతా దినోత్సవ ప్రతిజ్ఞ చేయించనున్నారని తెలిపారు. ఐక్యతా దినోత్సవం నాడు విద్యార్థులతో ఐక్యతా ప్రతిజ్ఞను చేయించడంతో పాటు సర్దార్ వల్లభాయ్ పటేల్ జీవితానికి సంబంధించి పలు కార్యక్రమాలు ఏర్పాటు చేసి అవగాహన కల్పించనున్నారని మేయర్ తెలిపారు. ఈ ర్యాలీలో డిప్యూటీ కమిషనర్ చెన్నుడు, ఆరోగ్య శాఖాధికారి, కార్పొరేటర్ సత్తార్ బాషా, వివిధ పాఠశాలల ఎన్‌సిసి విద్యార్థులు, నగరపాలక సంస్థ అన్ని విభాగాల అధికారులు, సిబ్బంది, సచివాలయ కార్యదర్శులు పాల్గొన్నారు.

## ఎస్‌పిడిసిఎల్ జిల్లా ఇంచార్జ్ ఎస్‌ఇగా శ్రీధర్



**నెల్లూరు అక్టోబర్ 31 ప్రభాతవార్త-హరనాథపురం** ఆం ధ్రప్రదేశ్ దక్షణప్రాంత విద్యుత్ పంపిణీ సంస్థ (ఏపిఎస్‌పిడిసిఎల్) జిల్లా ఫుల్ అడిషనల్ ఇంచార్జ్ సూపరిండెంటింగ్ ఇంజనీర్‌గా టి.శ్రీధర్‌ను నియమితులయారు. ఈమేరకు సంస్థ సిఎండి, మేనేజింగ్ డైరెక్టర్ సంతోష్‌రావు నియామక ఉత్తర్వులు జారీ చేశారు. ఎఫ్ఏసిగా ఆయన జిల్లా విద్యుత్ శాఖకు సంబందించిన అన్ని విభాగాలపై పూర్తి భాద్యతలు ఉన్న అధికారిగా భాద్యతలు నిర్వహిస్తారు. జిల్లా సూపిండెంటింగ్ ఇంజనీర్‌గా ఉన్న కాం ద్ర విజయకుమార్‌రెడ్డి ఇటీవల చీఫ్ జనరల్ మేనేజర్‌గా పదోన్నతి పొందడంతో ఆయన స్దానంలో తాత్కాలిక ఎస్ఈగా టి.శ్రీధర్‌ను ప్రభుత వ్ం నియమించింది. ఈమేరకు సోమవారం సాయంత్రం విద్యుత్ భవన్‌లోని ఎస్ఈ చాంబర్‌లో శ్రీధర్ పదవీ భాద్యతలు చేపట్టారు. ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్‌గా కనస్ట్రక్షన్ విభాగంలో పనిచేస్తున ఆయన అదనపు భాద్యతలు చేపట్టడం పట్ల పలువురు అభినందనలు తెలియజేశారు.

## దేశ ఔన్నత్యాన్ని కాపాడేందుకు సిద్దంగా వుండండి



**నెల్లూరు కలెక్టరేట్, అక్టోబరు 31 ప్రభాతవార్త** ఏ దేశం వెళ్ళినా..ఎన్ని భాషలు నేర్చినా భారతదేశ సమగ్రతను..సౌభ్రాతత్వాన్ని...ఔన్నత్యాన్ని కాపాడేందుకు యువత సిద్దంగా వుండాలని జిల్లా కలెక్టర్ కేవీఎన్చక్రధర్‌బాబు పిలుపునిచ్చారు. ఉక్కుమనిషి సర్దార్ వల్లభాయ్‌పటేల్ జయంతి పురస్కరించుకొని సోమవారం నెల్లూరులోని కస్తూర్బా కళాక్షేత్రం పటేల్ విగ్రహం వరకు నిర్వహించిన 3కే రన్‌లో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా నగర మేయర్ పొట్లూరి స్రవంతితో కలిసి పటేల్ విగ్రహానికి పూలమాలు వేసి నివాళులు అర్పించిన కలెక్టర్ అనంతరం మాట్లాడుతూ సర్దార్ వల్లభాయ్‌పటేల్ జయంతి పురస్కరించుకొని దేశవ్యాప్తంగా నేడు జాతీయ ఐక్యతా దినోత్సవం జరుపుకుంటున్నామన్నారు. ఇందులో భాగంగా ప్రజలలో జాతీయ భావాన్ని నింపేందుకు జిల్లావ్యాప్తంగా 3కే రన్‌లు నిర్వహించడం జరుగుతోందన్నారు. దేశానికి స్వాతంత్రం వచ్చాక కూడా వేర్వేరుగా వున్న వివిధ సంస్థానాలను తన నాయకత్వ లక్షణాలతో..ఉక్కు సంకల్పంతో అప్పటి ఉపప్రధాని-హోమ్‌మంత్రిగా వున్న సర్దార్ వల్లభాయ్‌పటేల్ విలీనం చేయడం జరిగిందన్నారు. స్వతంత్ర భారతాన్ని తీరిదిద్దిన అటువంటి మహనీయుల స్పూర్తితో జాతీయవాదాన్ని ముందుకు తీసుకుపోవాలన్న చక్రధర్‌బాబు ముఖ్యంగా యువత ఎక్కడ వున్నా..ఎన్ని భాషలు నేర్చినా భారతదేశ సమగ్రతను..సౌభ్రాతత్వాన్ని..ఔన్నత్యాన్ని కాపాడేందుకు ఎల్లవేళలా సిద్దంగా వుండాలన్నారు. ఈ సందర్భంగా ఆయన విద్యార్దినీ విద్యార్దులతో ప్రతిజ్ఞ చేయించారు. ఈ కార్యక్రమంలో సెట్నెల్ సీఈఓ పుల్లయ్య, జిల్లా పర్యాటకశాఖాధికారి కనకదుర్గాభవాని, యువజన సంక్షేమ అధికారి మహేందర్‌రెడ్డి, నెల్లూరు నగరపాలకసంస్ద ఇన్‌చార్జ కమీషనర్ చెన్నుడు తదితరులు పాల్గొన్నారు.







వైభవంగా కార్తీక సోమవారం పూజలు

# భారీవర్షాల నేపథ్యంలో అప్రమత్తంగా ఉండాలి



**నెల్లూరు కలెక్టరేట్, అక్టోబరు 31 ప్రభాతవార్త** జిల్లాలో నాలుగు రోజులపాటు భారీవర్షాలు కురిసే పరిస్దితి వున్నందున అధికారయంత్రాంగం అంతా అప్రమత్తంగా వుండాలని జిల్లా కలెక్టర్ కేవీఎన్ చక్రధర్‌బాబు పేర్కొన్నారు. సోమవారం కలెక్టరేట్‌లోని తిక్కన ప్రాంగణంలో జిల్లాస్థాయి అధికారులతో సమావేశమైన ఆయన ఈ సందర్భంగా మాట్లాడుతూ వచ్చే నాలుగు రోజులు జిల్లాలో 300 నుండి 400 మిల్లీమీటర్ల వరకు వర్షపాతం నమోదవుతుందని వాతావరణశాఖ పేర్కొన్న నేపథ్యంలో ఎటువంటి పరిస్దితులయినా ఎదుర్కొనేందుకు అధికారులు సిద్దంగా వుండాలన్నారు. ఈ నేపథ్యంలో తీర ప్రాంతాల మండలాలు, నదీతీరంలోని మండలాలపై ప్రత్యేక దృష్టి సారించాలని అలాగే లోతట్టు ప్రాంతాల ప్రజలను సురక్షిత ప్రాంతాలకు తరలించేందుకు సిద్దంగా వుండాలన్నారు. వాతావరణశాఖ హెచ్చరికల నేపథ్యంలో మత్స్యకారులను అప్రమత్తం చేయాలన్న ఆయన సముద్రంలోకి వేటకు వెళ్లకుండా చూడడంతోపాటు ఇప్పటికే సముద్రంలోకి వెళ్ళిన వారిని వెనక్కి పిలిపించాలన్నారు. ఇక ప్రతి మండలంలో కంట్రోల్ విభాగాన్ని ఏర్పాటుచేయాలన్న చక్రధర్‌బాబు జిల్లాస్థాయి కంట్రోల్ విభాగంతో వాటిని అనుసంధానం చేయాలన్నారు.

**జిల్లాకు 836 పనుల మంజూరు**

జిల్లాకు రాష్ట్ర ప్రభుత్వం 836 పనులు మంజూరు చేసిందన్న కలెక్టర్ ఆయా గడప గడపకూ మన ప్రభుత్వం కార్యక్రమంలో శాసనసభ్యులు గుర్తించి ప్రతిపాదించిన పనులన్నీ మంజూరు చేయడం జరిగిందన్నారు. ఎమ్మెల్యేలు ప్రతిపాదించిన పనులకు సంబంధించి పంచాయితీ తీర్మాణాలు చేయడంతోపాటు పరిపాలనా ఆమోదం పొందాలని.. తక్షణమే ఆయా పనులను ప్రారంభించాలన్నారు. ఇక జగనన్న ఇళ్ల నిర్మాణాలను వేగవంతం చేయాలన్న చక్రధర్‌బాబు నవంబరు నెలాఖరుకు గృహప్రవేశాలకు సిద్దం చేయాలన్నారు. ఇళ్ల నిర్మాణం జరుపుకుంటున్న పొదుపు మహిళలకు రూ. 35 వేల రూపాయల చొప్పున రుణాలిప్పించామన్న కలెక్టర్ ఈ నేపథ్యం లో వారి ఇళ్ల నిర్మాణం త్వరితగతిన పూర్తయ్యేలా చర్యలు తీసుకోవాలన్నారు. కాగా ఈ సమావేశంలో జాయింట్ కలెక్టర్ రోణంకి కూర్మనాథ్, ట్రైనీ కలెక్టర్ విధ్యాదరి, నుడా వైస్‌చైర్మన్ బాపిరెడ్డి, తెలుగుగంగ ప్రాజెక్ట్ కలెక్టర్ ఎంవీసుధాకర్, జిల్లా పరిషత్ సీఈఓ చిరంజీవి, డిపిఓ ఎం.ధనలక్ష్మి, డిఆర్‌డిఏ, డ్వామా, మెప్మా, ఏపీఎంఐపీ ప్రాజెక్ట్‌డైరక్టర్లయిన కేవీసాంబశివారెడ్డి, వెంకట్రావ్, రవీంద్ర, డీటీసీ చందర్, జలవనరులశాఖ ఎస్ఈ కృష్ణమోహన్, దేవాదాయశాఖ అసిస్టెంట్ కమీషనర్ పోరెడ్డి శ్రీనివాసులరెడ్డి, జిల్లా ఉపాధికల్పనాధికారి అందే సురేష్‌కుమార్, బీసీ సంక్షేమశాఖాధికారి వెంకటయ్య, దివ్యాంగుల సంక్షేమశాఖ ఏడి రాజకుమారి తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా రన్ ఫర్ యూనిటీ ర్యాలీ



**నెల్లూరు కార్పొరేషన్, అక్టోబరు 31, ప్రభాతవార్త:** పోలీసు అమరవీరుల సంస్మరణ వారోత్సవాలలో భాగంగా భారత దేశ ఉక్కు మనిషి స్వర్గీయ సర్దార్ వల్లభాయ్ పటేల్ జయంతి వేడుకలను పురస్కంరించుకుని పోలీసు పెరేడ్ గ్రౌండ్ నందు జిల్లా ఎస్పీ విజయరావు ఆధ్వర్యంలో 500 మంది పోలీసు అధికారులు, సిబ్బందితో జెండా ఊపి యూనిటీ రన్‌ను ప్రారంభించారు. పోలీసు పెరేడ్ గ్రౌండ్ నుంచి సర్దార్ వల్లభాయ్ పటేల్ విగ్రహం వరకు నిర్విరామంగా సాగిన ఈ ర్యాలీలో జిల్లా ఎస్పీ చివరి వరకు పరుగెత్తారు. తొలుత భారతదేశ ఉక్కుమనిషి విగ్రహానికి పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా పోలీసు అధికారులు, సిబ్బంది యువతతో దేశ అంతర్గత భద్రతకు కృషి చేస్తామని ప్రతిజ్ఞ చేయించారు. అనంతరం ఎస్పీ మాట్లాడుతూ దేశ సమగ్రతను కాపాడిన ఉక్కు మనిషి సంకల్పాన్ని దేశ ప్రజలు స్పూర్తిగా తీసుకోవాలని తెలిపారు. భారతదేశంలోని అన్ని ప్రాంతాలు భిన్నత్వంలో ఏకత్వం అనే నినాదాన్ని చాటుతూ స్వాతంత్ర్యం వచ్చే నాటికి రాచరిక పాలనలో ఉన్న 565 సంస్థానాలను, స్వాతంత్ర్యం పొందిన తరువాత కేవలం ఒకే ఒక్క సంవత్సరం కాలంలోనే భారతదేశంలో తన ధైర్య సాహసాలతో అన్ని సంస్థానాలను విలీనం చేసి భారత దేశ సమైక్యతకు పాటుపడిన మహోన్నతమైన వ్యక్తి అని కొనియాడారు. దేశ వారసులందరం 31 అక్టోబరు 31న రాష్ట్రీయ ఏక్తా దివస్‌గా జరుపుకుంటున్నామని తెలిపారు. దేశానికి పటేల్ అందించిన సేవలను స్ఫూర్తిగా తీసుకుని దేశ ఐక్యత, సౌభ్రాతత్వం, అంతర్గత భద్రతకు ప్రతి ఒక్కరు కట్టుబడి ఉండాలని తెలిపారు. దేశానికి ఎన్నో విధాలుగా సేవలందించిన పటేల్ 1950వ సంవత్సరం డిసెంబరు 15న తుదిశ్వాస విడిచారని తెలిపారు.

ఎన్‌సిసి, ఆర్మీ, నేవీ విద్యార్థులతో సరదాగా ముచ్చటించి బాగా చదవాలని విద్యార్థులకు సూచించారు.

# ఎమ్మెల్సీ ఎన్నికల్లో అధికార దుర్వినియోగం



**నెల్లూరు అక్టోబర్ 31, ప్రభాతవార్త-వైద్యం** జరగనున్న ఎమ్మెల్సీ ఎన్నికల్లో ఓటు ఆన్‌లైన్‌లో నమోదు చేసుకున్నా ఆర్డీఓ కార్యాలయంలో సబ్‌మిట్ చేసినా బిఎల్వోలు వచ్చి వెరిఫై చేయాలని నిబంధన పెట్టారని, ఒకవేళ ఒరిజినల్ సర్టిఫికేట్ చూపించిన ఓటర్ ఉండాలన్న నిబంధన పెట్టారని ఇన్ని నిబంధనలతో అధికార దుర్వినియోగం అయ్యే అవకాశం ఉందని తెలుగుదేశం పార్టీ పొలిట్‌బ్యూరో సభ్యుడు, మాజీమంత్రి సోమిరెడ్డి. చంద్రమోహన్‌రెడ్డి, టీడీపీ జాతీయ ప్రధాన కార్యదర్శి బీద.రవిచంద్రలు పేర్కొన్నారు. సోమవారం నగరంలోని తెలుగుదేశం పార్టీ జిల్లా కేంద్ర కార్యాలయంలో ఆత్మకూరు నియోజకవర్గ నాయకులతో విస్తృతస్థాయి సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి ముఖ్య అతిధులుగా సోమిరెడ్డి.చంద్రమోహన్‌రెడ్డి, బీద.రవిచంద్రలు పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఓటరు లేకపోయినా, ఇంట్లో వారు ఒరిజినల్ సర్టిఫికేట్ చూపిస్తె ఓటును అనుమతించాలనలి ఎలక్షన్ కమిషన్‌ను కోరారు. ఒరిజినల్ సర్టిఫికేట్లు చూపించినా వెరిఫికేషన్‌కి వెళ్ళకుండానే వారు లేరని ఉద్దేశ్య పూర్వకంగా రిజెక్ట్ చేసినా బిఎల్వోలపై ఎలక్షన్ కమిషన్‌కి ఫిర్యాదు చేస్తామని వారు హెచ్చరించారు. గతంలో ఉన్న ఓటర్ లిస్టుకే చేర్పులు వచ్చేవని, ఇప్పుడు పాత ఓటర్ లిస్టులను పూర్తిగా రద్దు చేసి కొత్తది తయారు చేస్తున్నారని దీనిపై కలెక్టర్ ప్రత్యేక దృష్టి సారించి అవకతవకలు లేకుండా ఓటర్ నమోదు జరిగేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. నాయకులకు తూర్పు రాయలసీమ పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల గూర్చి, ఓటర్ వెరిఫికేషన్‌పై ఓటర్ల మార్పులు, చేర్పులు తొలగింపులపై వివరించారు. ఎమ్మెల్సీ ఎన్నికల ఓట్లు చేర్పించాలని ఓటర్ వెరిఫికేషన్, సభ్యత్వ నమోదు కార్యక్రమం చేపట్టాలని సూచించారు. అనంతరం ఎమ్మెల్సీ అభ్యర్థి కంచర్ల.శ్రీకాంత్‌ను నియోజకవర్గ నాయకులకు పరిచయం చేశారు. ఈ కార్యక్రమంలో ఆత్మకూరు నియోజకవర్గం పరిశీలకులు రమణ, మాజీ జెడ్పీ చైర్మన్ బొమ్మిరెడ్డి.రాఘవేంద్రరెడ్డి, మాజీ ఎమ్మెల్యే కొమ్మి.లక్ష్మయ్యనాయుడు, రాష్ట్రపార్టీ కార్యనిర్వాహక కార్యదర్శి గుటూరు.మురళికన్నబాబు రాష్ట్ర కార్యదర్శి దావా.పెంచలరావు, జిల్లా కమిటీ నాయకులు, నియోజకవర్గ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## నెలరోజులపాటు ప్రత్యేక పారిశుద్ధ్య కార్యక్రమాలు



**నెల్లూరు కలెక్టరేట్, అక్టోబరు 31 ప్రభాతవార్త** వర్షాకాలం నేపథ్యంలో అంటు వ్యాధులు ప్రబలకుండా చర్యలు తీసుకొనే ప్రక్రియలో భాగంగా జిల్లా వ్యాప్తంగా నవంబరు 1 నుండి 30 వరకు నెల రోజులపాటు ప్రత్యేక పారిశుద్ధ్య కార్యక్రమాలు నిర్వహించనున్నట్లు జిల్లా పంచాయితీ అధికారి ఎం.ధనలక్ష్మి ఒక ప్రకటనలో పేర్కొన్నారు. డెంగ్యూ, మలేరియా, టైఫాయిడ్ తదితర వ్యాధులు జిల్లాలో నమోదవుతున్న నేపథ్యంలో ప్రత్యేక పారిశుద్ధ్య కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతోందన్నారు. ఇందులో భాగంగా ప్రతిరోజూ ఒక కార్యక్రమం నిర్వహించాల్సి వుందన్న డిపిఓ నిర్దేశించిన కార్యక్రమాలు పక్కాగా జరిగేలా ఎంపీడీఓలు, డివిజనల్ పంచాయితీ అధికారులు పర్యవేక్షించాల్సి వుందన్నారు.

# జొన్నవాడ కామాక్షితాయి సన్నిధిలో లక్షదీపోత్సవం





**బుచ్చి అక్టోబర్ 31 ప్రభాతవార్త** పవిత్ర పుణ్యక్షేత్రమైన జొన్నవాడలో కార్తిమాస మొదటి సోమవారం పురష్కరించుకొని శ్రీమల్లికార్జునస్వామి వారికి ఉదయం నుండి అభిషేకాలు నిర్వహించారు.భారతదేశంలో 11 నదుల నుండి తెచ్చిన జలాలతో స్వామి వారిని అభిషేకించారు. ఉదయం స్వామి వారికి శ్రీమల్లికార్జునస్వామి వారికి,కామాక్షితాయికి కల్యాణం నిర్వహించారు. సాయింత్రం లక్షదీపాలు వెలిగించారు. బుచ్చిరెడ్డిపాళెం నగరపాలక పంచాయతీ చైర్‌పర్సన్ మోర్ల సుప్రజ మురళీ దంపతులు స్వామి వారిని,అమ్మవారిని దర్శించుకున్నారు. కార్యక్రమాలను ఆలయ ఇఓ డబ్బుగుంట వెంకటేశ్వర్లు ట్రస్టు బోర్డు మెంబర్లు తిరువాయిపాటి నందకుమార్, ఆమూలూరు విమలమ్మ,తిరుమూరు సుప్రజ, బట్టేపాటి విజయమ్మ,గుంటూరు కామేశ్వరీ, కాగొల్లు పద్మ, ముంగరశివకుమార్, శ్రీశైలంశశిశేఖర్ శర్మ,గుమ్మ రఘురామయ్యలు పర్యవేక్షించారు.పెద్ద ఎత్తున భక్తులు పాల్గొన్నారు.

# ధాన్యం డబ్బులిప్పించాలంటూ కలెక్టరేట్‌లో బైటాయింపు



**నెల్లూరు కలెక్టరేట్, అక్టోబరు 31 ప్రభాతవార్త** ప్రభుత్వానికి ధాన్యం అమ్మిన తమకు అందుకు సంబందించి ఇవ్వాల్సి న డబ్బులిప్పించాలంటూ ఉలవపాడు మండలం వీరేపల్లికి చెందిన రైతులు పొట్టేళ్ళ వెంకటేశ్వర్లు, సుబ్బారావు, మాల్యాద్రి, ప్రభాకర్, వెంకటరామరాజు తదితరులు సోమవారం కలెక్టరేట్‌లో స్పందన కార్యక్రమం జరుగుతున్న తిక్కన ప్రాంగణంలో బైటాయించారు. ఆరు నెలల క్రితం ధాన్యం అమ్మగా ఇంతవరకు తమకు అందుకు సంబంధించిన డబ్బులివ్వలేదన్న వారు ఇందుకోసం కలెక్టరేట్‌కు వచ్చి మూడుసార్లు విన్నవించుకున్నా ఫలితం లేకుండా పోయిందన్నారు. తమ ఒక్క గ్రామంలోనే ధాన్యం రైతులకు ప్రభుత్వం రూ. 3 కోట్లు చెల్లించాల్సి వుందన్నారు. ఆరుగాలం శ్రమించి పండించిన ధాన్యాన్ని తీసుకున్న ప్రభుత్వమే డబ్బులు చెల్లించకపోతుండడంతో ఆర్దికంగా ఇబ్బందులు పడుతున్నామన్న వీరేపల్లి రైతులు మరోవైపు తీసుకున్న పంటరుణాలు కట్టాలని బ్యాంక్‌లు నోటీసులు పంపుతున్నాయన్నారు. ఈ నేపథ్యంలో ధాన్యం డబ్బులిప్పించకుంటే మరణమే శరణ్యమన్నారు.

రైతుల ఆవేదనకు స్పందించిన కలెక్టర్ కేవీఎన్చక్రధర్‌బాబు వారి వద్దకు వచ్చి కాస్త ఓపిక పట్టాలని ధాన్యం డబ్బులిప్పించే బాధ్యత తనదని హామీ ఇచ్చారు.

తిరిగి పంట సాగుచేసుకొనేందుకు సబ్సిడీతో విత్తనాలు, పంటరుణాలు ఇప్పిస్తామన్న కలెక్టర్ స్పందన కార్యక్రమం జరుగుతున్నప్పుడు బైటాయింపు జరపడం సబబుకాదన్నారు.

## బిసి ఇండస్ట్రియల్ పాలసీని అమలు చేయాలి



**నెల్లూరు టౌన్, అక్టోబరు 31, ప్రభాతవార్త:** దేశవ్యాప్తంగా బిసి ఇండస్ట్రియల్ పాలసీని అమలు చేయాలని బిసి సంక్షే సంఘం రాష్ట్ర అధ్యక్షులు ఉల్లిపాయల శంకరయ్య కోరారు. శనివారం నెల్లూరులోని జిల్లా కార్యాలయంలో కోవూరు నియోజకవర్గం సీమాంధ్ర బిసి సంక్షేమ సంఘం అనుబంధ సంఘమైన బిసి విద్యార్థి సంఘం అధ్యక్షులుగా బెల్లంకొండ శ్రీనాథ్‌ను నియమించారు. ఈ సందర్భంగా ఉల్లిపాయల శంకరయ్య మాట్లాడుతూ అన్ని మండలాలు పర్యటించి బిసి విద్యార్థుల సమస్య తెలుసుకుని పరిష్కారం చేయాలన్నారు. అదేవిధంగా ప్రభుత్వం ద్వారా రావలసిన పథకాలు విద్యార్థులకు తెలియజేయాలన్నారు. బిసి విద్యార్థులకు అవగాహనా సదస్సులు ఏర్పాటు చేయడం జరుగుతుందన్నారు. బిసి విద్యార్థులు ఉన్నత విద్యనభ్యసించి నిరుద్యోగులుగా ఉన్నందున భారతదేశ వ్యాప్తంగా బిసి ఇండస్ట్రియల్ పాలసీని అమలు చేయాలని కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో టి.వివేక్ యాదవ్, బి.సాయి, జి.వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

## వర్క్‌షాపును విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలి




**కోవూరు, అక్టోబర్31 ప్రభాతవార్త:** ఇంజనీరింగ్ విద్యార్థులు భవిష్యత్తులో ఉద్యోగాభివృద్ధి కొరకు ఈ వర్క్‌షాపు ఎంతగానో ఉపయోగపడుతుందని, దీనిని వారు పూర్తిస్థాయిలో సద్వినియోగం చేసుకోవాలని కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ కె. సందీప్‌కుమార్ అన్నారు. కోవూరు మండలం గంగవరం గ్రామంలోని గీతాంజలి ఇంజనీరింగ్ కళాశాలలో సోమవారం సివిల్ ఇంజనీరింగ్ విభాగం ఆధ్వర్యంలో ద్వితీయ సంవత్సరం విద్యార్థులకు బిల్డింగ్, డ్రాఫ్టింగ్, యూసింగ్ ఆటో క్యాడ్ వర్క్‌షాపును ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పరిశ్రమల్లో వివిధ బిల్డింగ్‌లు డిజైన్ చేయుటకు ఈ ఆటోక్యాడ్ సాఫ్ట్‌వేర్ ఎంతగానో ఉపయోగపడుతుందన్నారు. సివిల్ విభాగాధిపతి పి. సాయికృష్ణ మాట్లాడుతూ రెండవ సంవత్సరం విద్యార్థులు ఈ బిల్డింగ్ డిజైన్ వర్క్‌షాపును పూర్తిస్థాయిలో అవగాహన చేసుకుంటే భవిష్యత్తులో వారికి ఎంతగానో ఉపయోగపడుతుందన్నారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర నైపుణ్యాభివృద్ధి సంస్థ గీతాంజలి కళాశాల సంయుక్త ఆధ్వర్యంలో ఈ అవగాహన సదస్సు నిర్వహించినట్లు ఐఐసీసీ విభాగాధిపతి పి. చక్రపాణి తెలిపారు. ఈ కార్యక్రమంలో సమన్వయకర్త వి. రాధాకృష్ణ, శిక్షకులు కె. శ్రీకాంత్, బ్రహ్మరేష్, అధ్యాపకులు ఉన్నారు.

## ఇందిరాగాంధీకి ఘన నివాళులు



**కోవూరు, అక్టోబర్31 ప్రభాతవార్త** : మాజీ ప్రధాని ఇందిరాగాంధీ వర్ధంతి సందర్భాన్ని పురస్కరించుకుని కోవూరులోని శాఖా గ్రంథాలయంలో జాతీయ సమైక్యతలో భాగంగా సోమవారం ఆమె చిత్రపటానికి లైబ్రేరియన్ జె. సురేంద్రరెడ్డి పూలమాల వేసి నివాలులర్పించారు. ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయులు కె. రజిత మాట్లాడుతూ భారతదేశానికి తొలి మహిళా ప్రధానిగా పనిచేసి ఎంతో ధైర్యసాహసాలతో బాధ్యతలు చేపట్టారన్నారు. అటువంటి మహనీయులను నేటి యువత ఆదర్శంగా తీసుకోవాలని సురేంద్రరెడ్డి తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆర్. సత్యనారాయణ, విద్యార్థులు ఉన్నారు.

## మెగా లోక్ అదాలత్ సేవలు సద్వినియోగం చేసుకోవాలి



**కోవూరు, అక్టోబర్31 ప్రభాతవార్త** : పెండింగ్ కేసుల పరిష్కారానికి కోవూరులోని కోర్టు ప్రాంగణంలో నవంబర్ 12వ తేదిన నిర్వహించనున్న మెగా లోక్ అదాలత్‌లో రాజీకి వీలుపడే కేసులన్నింటినీ సులువుగా పరిష్కరించుకోవాలని కోవూరు సీఐ రామకృష్ణారెడ్డి తెలిపారు. కోవూరులోని సర్కిల్ కార్యాలయంలో సోమవారం ఆయన మాట్లాడుతూ పెండింగ్ కేసుల పరిష్కారానికి కక్షిదారులు కోర్టు చుట్టూ తిరుగుతూ విలువైన కాలాన్ని వృదా చేసుకోకుండా ఈ లోక్ అదాలత్‌లో వాటిని సులువుగా పరిష్కరించుకోవచ్చున్నారు. ముఖ్యంగా ఈ లోక్ అదాలత్‌లో రాజీ అయ్యే కేసులకు పూర్తిస్థాయిలో చట్టభద్రత ఉంటుందన్నారు. దీనిని దృష్టిలో పెట్టుకుని ఈ మెగా లోక్ అదాలత్‌ను కక్షిదారులు పెండింగ్ కేసులు పరిష్కరించుకుని లోక్ అదాలత్ సేవలు సద్వినియోగం చేసుకోవాలన్నారు.

## గీతాంజలిలో నేషనల్ యూనిట్ డే



**కోవూరు, అక్టోబర్31 ప్రభాతవార్త** : కోవూరు మండలం గంగవరం గ్రామంలోని గీతాంజలి ఇంజనీరింగ్ కళాశాలలో సోమవారం ఎన్ఎస్ఎస్ విభాగం ఆధ్వర్యంలో సర్దార్ వల్లభభాయ్ పటేల్ జయంతి సందర్భంగా జాతీయ ఐక్యతా దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించుకున్నారు. ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ సందీప్‌కుమార్ మాట్లాడుతూ సర్దార్ వల్లభభాయ్ పటేల్ హోమ్ శాఖ మంత్రిగా దేశ సమైక్యత కోసం అహర్నిశలు కృషి చేశారన్నారు. ఈ సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో పాలిటెక్నిక్ ప్రిన్సిపాల్ మహేంద్రబాబు, ఎన్ఎస్ఎస్ విభాగాధిపతి వై. మురళీకృష్ణ, అధ్యాపకులు, విద్యార్థులు ఉన్నారు.

## నియోజకవర్గ బీజేపీ సమావేశం నేడు

**కోవూరు, అక్టోబర్31 ప్రభాతవార్త** : కోవూరులోని రైల్వే రోడ్డులో ఉన్న కన్యకా పరమేశ్వరి కళ్యాణ మండపంలో మంగళవారం ఉదయం 10 గంటలకు కోవూరు నియోజకవర్గ బీజేపీ ప్రత్యేక సమావేశం నిర్వహిస్తున్నట్లు మండల పార్టీ అధ్యక్షులు ఐ. రఘురామయ్య తెలిపారు. స్థానిక బీజేపీ కార్యాలయంలో సోమవారం ఆయన మాట్లాడుతూ ప్రధానంగా ఈ సమావేశం ఎమ్మెల్సీ ఎన్నికలు సంబంధించి జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథులుగా రాష్ట్ర సహ ఇన్‌చార్జి సునీల్ దియోధర్, రాష్ట్ర బీజేపీ ప్రధాన కార్యదర్శి సూర్యనారాయణ రాజు, జిల్లా అధ్యక్షులు భరత్‌కుమార్‌లు పాల్గొంటారన్నారు. ఈ కార్యక్రమానికి నియోజకవర్గంలోని బీజేపీ మండల నాయకులు, జిల్లా నాయకులు పాల్గొని విజయవంతం చేయాలని ఈ సందర్భంగా ఆయన పిలుపునిచ్చారు.

## రిజిస్ట్రేషన్లపై అవగాహన సదస్సు, గ్రామసభ



**అల్లూరు, అక్టోబరు 31 ప్రభాతవార్త:** అల్లూరు సబ్ రిజిస్ట్రార్ వంశీకృష్ణ ఆధ్వర్యంలో సోమవారం గ్రద్దగుంట గ్రామ సచివాలయం వద్ద రిజిస్ట్రేషన్లపై అవగాహన సదస్సు, గ్రామ సభ నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఎంపిడివో శ్రీదేవి, ఎంపిపి దర్శిగుంట శశిరేఖలు పాల్గొన్నారు. సబ్ రిజిస్ట్రార్ వంశీకృష్ణ గ్రామసభలో మాట్లాడుతూ వ్యవసాయ భూములను ప్రతి ఒక్కరు రిజిస్ట్రేషన్ చేసుకునే విధంగా సచివాలయ సిబ్బంది ప్రజలకు అవగాహన కల్పించాలన్నారు. రాష్ట్ర ప్రభుత్వం అన్ని సచివాలయాలలో రిజిస్ట్రేషన్లు చేసుకునేందుకు ఏర్పాట్లు చేసిందన్నారు. ఈ అవకాశాన్ని ప్రతి గ్రామంలో సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు. రిజిస్ట్రేషన్లు చేసుకోవడం వల్ల ఇళ్ళు, ఇళ్ళ స్థలాలకు, వ్యవసాయ భూములకు సరైన పత్రాలు లభించి భవిష్యత్ తరాలకు ఉపయోగపడతాయని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ దాసరి మల్లికార్జున, సచివాలయ సిబ్బంది, గ్రామస్తులు పాల్గొన్నారు.

## దేశాన్ని ఐక్యంచేసిన నేత వల్లబాయ్‌పటేల్



**వరికుంటపాడు, అక్టోబర్31, ప్రభాతవార్త:** దేశంలో వున్నటువంటి అనేక సంస్తనాలను ఐక్యంచేసి అందరూ భారతీయులే అని చాటిచెప్పినవ్యక్తి సర్దార్ వల్లబాయ్‌పటేల్ అని ఎం.పి.డి.ఒ విజయభాస్కర్‌రావు సర్పంచ్ కొండిపోగు. దిలీప్‌కుమార్ పేర్కొన్నారు. సోమవారం వల్లబాయ్‌పటేల్ జయంతి సందర్భంగా వరికుంటపాడు సచివాలయరంచాయతీ కార్యదర్శి శ్రీనివాసులు ఆద్వర్యంలో జాతీయ ఐక్యతాదినోత్సవం ర్యాలి నిర్వహించారు. అలాగే విరువూరు సిచివాలయ పరిధిలో నార్తకొండాయపాళెం పంచాయతీ కార్యదర్శి విష్ణు ఆద్వర్యంలో ఈవేడుకల్ని నిర్వహించారు. ఈసందర్భంగా ఎం,పి.డి.ఒ మాట్లాడుతూ భారతదేశ మొట్టమొదటి ప్రధాని దేశమంతటా ఒకే నినాదంతో ఒకేజండా అందరం భారతీయులమని సంకల్పంతో నడిచిన వ్యక్తి సర్దార్‌వల్లబాయ్‌పటేల్ అన్నారు. ఆమహనీయుని విద్యార్దులు ఆదర్శంగా తీసుకొని నడుచుకోవాలన్నారు. ఈకార్యక్రమంలో స్తానిక ఉన్నతపాఠశాల ప్రదానోపాద్యాయుడు శ్రీనివాసులరెడ్డి, మాలకొండయ్య, సచివాలయ సిబ్బందిశేషారెడ్డి, నారాయణ, షంషీర్, మల్లికార్జున, కైరూన్‌బి, చంద్రశేఖర్, ఎం.పి.డి.ఒ కార్యాలయ జూనియర్ అసిస్టెంట్ రామకృష్ణారెడ్డి విద్యార్దిని, విద్యార్దులు, ఉపాద్యాయులు, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

## ఎం.జి ఎన్.ఆర్.ఇ.జి.ఎస్ సమావేశంలో బయటపడ్డ అవకతవకలు

**కొండాపురం, అక్టోబర్31, ప్రభాతవార్త:** కొండాపురం మండలంలో జరిగిన ఎం.జి.ఎన్.ఆర్.ఇ.జి.ఎస్ పనులపై మండలస్తాయి సమీక్షాసమావేశం జరిగింది. ఈసమావేశానికి ముఖ్యఅతిదిగా అడిషనల్ పి.డి ఎ.నిర్మలాదేవి విచ్చేశారు. తొలుత అజండా వినిపించారు. అనంతరం మండలంలోని 19పంచాయతీలలో ఒక్కొక్క పంచాయతీపై జరిగిన ఎక్వైరీని వివరించగా అందులో అనేక పంచాయతీలలో అవకతవకలు జరిగినట్లు గుర్తించారు. ఈసందర్భంగా ఆమె మాట్లాడుతూ మొక్కలువేసి వాటిసంరక్షణ సరిగాచూడనందున అవి చనిపోయినట్లు తెలపడంతో వాటి బాగోగులు చూసుకొనే భాద్యత మీకులేదాలని ప్రశ్నించారు. చనిపోయిన మొక్కలస్తానంలో మరో మొక్కవేసి బ్రతికించాలని ఆదేశించారు. మొక్కలు బతకడంలేదని కొందరు తెలుపడంతో ముందుగా సాయిల్ టెస్ట్ చేయించి సాయిల్‌కు అనుకూలంగా వుండే మొక్కలు నాటాలన్నారు. పనులకు సంబందించిన రికార్డులు ఎఫ్.ఎలు సక్రమంగా అందజేయలేదని ఆమె దృష్టికిరాగా రికార్డులు సక్రమంగా అందజేయనందున మీ మీద రికవరీ పడేఅవకాశం వుందన్నారు. రికార్డులు అందజేసి రికవరీ మీమీదపడకుండా చూసుకోవాలన్నారు. ఈసమావేశంలో ఎం.పి.డి.ఒ బ్రహ్మయ్య, అన్నిశాఖల అదికారుల పాల్గొన్నారు.

## విశ్వనాదరావుపేటలో జాతీయ సమైఖ్యతాదినోత్సవం



**బిట్రగుంట, అక్టోబర్31, ప్రభాతవార్త:** బోగోలు మండలం విశ్వనాథరావుపేటలోని జిల్లాపరిషత్ ఉన్నతపాఠశాలలో సోమవారం సర్దార్ వల్లబాయ్‌పటేల్ జయంతిని పురష్కరించుకొని జాతీయ సమైఖ్యతాదినోత్సం నిర్వహించారు. ఈకార్యక్రమంలో విద్యార్దులచేత జాతీయ సమైఖ్యతకు కట్టుబడివుంటామని విద్యార్దులచేత ప్రతిజ్ఞచేయించారు. ఈకార్యక్రమంలో మండల విద్యాశాఖాదికారి జయంతిబాబు, ఉన్నతపాఠశాల ప్రదానోపాద్యాయుడు రవీంద్రనాద్ ఠాగూర్ ఉపాద్యాయులు ఎన్.సి.సి విద్యార్దులు పాల్గొన్నారు.

## గ్రాడ్యుయోట్ ఓటు ఆన్‌లైన్ నమోదుపై అవగాహన



**జలదంకి, అక్టోబర్31, ప్రభాతవార్త:** స్తానిక ఆర్.టి.సి బస్టాండ్ ఆవరణలో సోమవారం గ్రాడ్యుయేట్ ఓటు నమోదు ప్రక్రియపై అవగాహన కార్యక్రమం, అన్‌లైన్ నోమోదు నిర్వహించారు. ఐకేర్‌మిషన్ అధ్యక్షుడు వడ్డే. శ్రీనాద్‌రెడ్డి ఆద్వర్యంలో జరిగిన కార్యక్రమంలో దీనిపై అవగాహన కల్పించారు. మార్చి 23న జరిగే శాసనమండలి ఎన్నికల్లో ఓటుహక్కు పొందడం ఎంతైనా అవసరమని కావున పట్టభద్రులందరూ తప్పక ఓటు హక్కుపొందాలని పిలుపునిచ్చారు. ఉదయం నుంచిమద్యాహ్నం వరకు జరిగిన అవగాహనలో పలువురు పట్టభద్రులు పాల్గొన్నారు.

## జగన్ బెయిల్‌ను రద్దు చేసి అరెస్టు చేయాలి



**నెల్లూరు అక్టోబర్ 31, ప్రభాతవార్త-వైద్యం** : రాష్ట్ర ముఖ్యమంత్రి జగన్‌పై ఉన్న కేసులను దృష్టిలో ఉంచుకుని తక్షణమే ఆయన బెయిల్‌ని రద్దు చేసి అరెస్టు చేయాలని తెలుగుదేశం పార్టీ నగర నియోజకవర్గ అధ్యక్షుడు ధర్మవరం. సుబ్బారావు డిమాండ్ చేశారు. సోమవారం గుప్తాపార్కు సమీపంలో ఉన్న సుబ్బారావు కార్యాలయంలో విలేఖరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జగన్ అధికారంలోకి వచ్చిననాటి నుండి టీడీపీ నాయకులపై కుట్ర పూరితంగా వ్యవహరిస్తున్నాడని ధర్మవరం ఆరోపించారు. ఈడీ కేసుల్లో ప్రధాన ముద్దాయిగా జగన్ బెయిల్ రద్దు చేయాల్సిందిపోయి, ఎలాంటి అన్యాయాలు, అక్రమాలకు హత్యలకు, ధౌర్యనాలు, దోపిడీలకు పాల్పడని నారాయణ బెయిల్ రద్దు చేసి అరెస్టు చేయాలని చూడడం దారుణమన్నారు. వైకాపా జగన్‌రెడ్డి పాలనలో అత్యాచారాలు, హత్యలు, దొంగలు, దోపిడీదారులను అరెస్టు చేయకుండా ఎంతోమందికి విద్యాబుద్ధులు నేర్పించి మంచి దారిని చూపిస్తున్న నారాయణ లాంటి మంచి వ్యక్తిని ఇబ్బందులకు గురిచేయాలనుకోవడం హేయమైన చర్యన్నారు. ఏ రాష్ట్రంలో లేనివిధంగా ఆంధ్రాలోనే కోర్టుల్లోనే చోరీలు జరుగుతున్నాయంటే అందుకు బాధ్యుడు జగనేనని ఆరోపించారు. అమాయక ప్రజలను, టీడీపీ నాయకులు, కార్యకర్తలను కక్ష సాధింపు కోసం అధికారంలోకి వచ్చి కుట్ర పూరితంగానే నారాయణ విద్యా సంస్థల అధినేత నారాయణ బెయిల్ రద్దు అయ్యేలా చేసిన ద్రోహి జగన్ అని సుబ్బారావు మండిపడ్డారు. ప్రజలు వైసీపీ నాయకుల చేష్టలకు ఛీకొడుతున్నా ఇంకా ఈ కుట్ర పూరిత రాజకీయాలు మార్చుకోలేని నీఛ సంస్కృతి జగన్‌దన్నారు. ఇకపైనా కుట్ర రాజకీయాలకు స్వస్తి పలికి ప్రజలకు సేవ చేయాలని ఆయన హితవు పలికారు. నారాయణపై కుట్రలు చేసినా రాష్ట్ర ప్రజలు ఆయనకు తోడుగా ఉంటారని ఆయనను ఏవ్వరూ ఏమి చేయలేరన్నారు.

## బిజెపి ఎమ్మెల్సీ అభ్యర్ధిని గెలిపించేందుకు కృషి చేయాలి



**కావలి, అక్టోబరు 31 ప్రభాతవార్త:** బిజెపి ఎమ్మెల్సీ అభ్యర్థులు విజయం సాధించేలా నాయకులు, కార్యకర్తలు పాటుపడాలని బిజెపి జాతీయ కార్యదర్శి సునీల్ దేవధర్ తెలిపారు. తూర్పురాయలసీమ పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల సన్నాహక సమావేశం సోమవారం కావలి నమస్కార్ హోటల్ సమావేశ మందిరంలో జరిగింది. ఈ సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. పట్టభద్రులకు ఓటు హక్కు కల్పించి బిజెపి ఎమ్మెల్సీ అభ్యర్ధి విజయం సాధించేలా కృషి చేయాలన్నారు. ఆంధ్రప్రదేశ్‌లో బిజెపి తన సత్తా చాటి చెప్పాలన్నారు. ప్రధాని నరేంద్ర మోడీ అభివృద్ధి పథకాల ప్రచారాన్ని ప్రజల్లోకి తీసుకెళ్లాలన్నారు. ఈ సమావేశంలో బిజెపి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సూర్యనారాయణరాజు, ఎమ్మెల్సీ వాకాటి నారాయణరెడ్డి, జిల్లా అధ్యక్షులు గుండ్లపల్లి భరత్‌కుమార్ యాదవ్, రాష్ట్ర కార్యదర్శి అంచిపాక కమల, రాష్ట్ర క్రమశిక్షణ కమిటీ సభ్యులు కందుకూరి వెంకట సత్యనారాయణ, తదితరులు పాల్గొని మాట్లాడారు.

## కావలిలో ఎంఎస్ఆర్ విద్యార్థుల సమైక్యతా ర్యాలీ

**కావలి, అక్టోబరు 31 ప్రభాతవార్త:** సర్దార్ వల్లబాయ్ పటేల్ జయంతిని పురస్కరించుకొని కావలి పట్టణంలోని ఎంఎస్ఆర్ డిగ్రీ కళాశాల ఎన్ఎస్ఎస్ యూనిట్ ఆధ్వర్యంలో సోమవారం సమైక్యలా ర్యాలీ నిర్వహించారు. రన్ ఫర్ యూనిటీ కార్యక్రమాన్ని చేపట్టారు. విద్యార్థిని, విద్యార్థులు జాతీయ సమైక్యతా ప్రతిజ్ఞ చేశారు. ఈ కార్యక్రమంలో కళాశాల ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్ కె.అనూరాధ, మహ్మద్ హుస్సేన్, అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## కార్మిక చట్టాలకు తూట్లు పొడుస్తున్న కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు




**కావలి, అక్టోబరు 31 ప్రభాతవార్త:** కార్మికుల హక్కుల్ని హరించి కార్మిక చట్టాలకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు తూట్లు పొడుస్తున్నాయని ఈ ప్రభుత్వాలకు రోజులు దగ్గర పడ్డాయని మున్సిపల్ వర్కర్స్ యూనియన్ జిల్లా అధ్యక్షులు మల్లి అంకయ్య దుయ్యబట్టారు. కావలి పట్టణం మున్సిపల్ కార్యాలయం ఎదురుగా సోమవారం ఎఐటియుసి 103వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు ఘనంగా జరిగాయి. జెండాని ఎగురవేశారు. స్వీట్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. కార్మికులకు అండగా ఎఐటియుసి పనిచేస్తోందన్నారు. కార్మికుల హక్కుల కోసం పోరాటం చేస్తుందన్నారు. కార్మికుల అభ్యున్నతికి గండికొడుతూ ఈ ప్రభుత్వాలు కార్పొరేట్లకు అనుకూలంగా వ్యవహరిస్తున్నాయన్నారు. కార్మికులందరూ ఒకేతాటిపై నిలబడి కార్మిక చట్టాలు రక్షించుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎఐటియుసి నియోజకవర్గ నాయకులు చేవూరు కొండయ్య, సిపిఐ నాయకులు నాగరాజు, బోసు, కార్మిక నాయకులు ఆదినారాయణ, కార్మికులు పాల్గొన్నారు.

## బడుగు,బలహీన వర్గాల ఆశాజ్యోతి ఇందిరమ్మ



**వింజమూరు, అక్టోబర్31, ప్రభాతవార్త:** భారత ప్రధానమంత్రిగా బడుగు, బలహీన వర్గాల సంక్షేమం కోసం తుదిశ్వాస వరకు పోరాడిన మహోన్నత మహిళ మాజీ ప్రధాని ఇందిరాగాంధీ అని కాంగ్రెస్ పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి మద్దూరు రాజగోపాల్‌రెడ్డి పేర్కొన్నారు. సోమవారం ఇందిరాగాంధీ వర్ధంతిని పురస్కరించుకొని బంగ్లాసెంటర్‌లోని కాంగ్రెస్ కార్యాలయంలో ఆమె చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ప్రభుత్వ వైద్యశాలలోని రోగులకు పండ్లు, రొట్టెలు పంపిణీ చేశారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ మాజీ ప్రధాని ఇందిరాగాంధీ బ్యాంకుల జాతీయకరణ, రాజభరణాలు రద్దుతోపాటు 20సూత్రాల కార్యాచరణ ప్రణాళికను రూపొందించి వాటిని అమలు చేయడంలో ధైర్యసాహసాలు చూపిన గొప్ప నేతగా ఇందిరమ్మ నిలిచిపోయారన్నారు. దేశ సమగ్రత, సత్యానిష్టకోసం పరితపించిన ఇందిరాగాంధీ దేశ చరిత్రలో సువర్ణ అక్షరాలతో లిఖింపబడి ఆదర్శ ప్రధానిగా నిలిచిపోయారన్నారు. ఆమె లేని లోటు తీర్చలేనిదన్నారు. సర్ధార్ వల్లభాయిపటేల్ జయంతి వేడుకలు భారతదేశానికి మొదటి ఉప ప్రధానిమంత్రిగా దేశానికి తనవంతు సేవలందించి ఉక్కు మనిషిగా సర్దార్ వల్లభాయి పటేల్ ప్రముఖ రాజకీయ ప్రజ్ఞాశాలి అని రాజగోపాల్‌రెడ్డి పేర్కొన్నారు . 1875లో గుజరాత్‌లోని నడియాడ్ గ్రామంలో జువేరిభాయిపటేల్ -లాడ్‌బాయి దంపతులకు పటేల్ జన్మించారన్నారు. స్వతంత్ర ఉద్యమంలో మహాత్మగాంధీ, జవహర్‌లాల్ నెహ్రూకు దగ్గరై స్వతంత్ర ఉద్యమంలో పనిచేశారన్నారు . దేశాభివృద్ధిలో పారిశ్రామికవేత్తలు, పెట్టుబడిదారులు సహకరించాలని సూచించిన మేధావి అన్నారు. దేశభవిష్యత్తులో ప్రధానంగా విద్యార్థులు మౌనంగా ఉండరాదని, సమాజానికి మార్గనిర్దేశకులుగా విద్యార్థులు తయారు కావాలని పటేల్ సూచించారన్నారు. ఈకార్యక్రమంలో మండల కాంగ్రెస్‌పార్టీ కన్వీనర్ పైడాల రామిరెడ్డి, ప్రభుత్వ వైద్యశాల వైద్యులు , సిబ్బంది పాల్గొన్నారు.

## ఘనంగా సర్ధార్‌వల్లభాయిపటేల్ జయంతి వేడుకలు




**వింజమూరు, అక్టోబర్31, ప్రభాతవార్త:** వింజమూరులోని గ్రామ పంచాయతీ కార్యాలయంలో సోమవారం భారత ఉప ప్రధాని స్వర్గీయ సర్ధార్‌వల్లభాయి పటేల్ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. సర్పంచ్ ఎన్.సృజన ముందుగా సర్ధార్‌వల్లభాయి పటేల్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈసందర్భంగా సృజన మాట్లాడుతూ పటేల్ భారత సమైక్యానికి ఎంతో కృషి చేశారన్నారు. సుమారు 565సంస్థానాలు ఉండగా అప్పట్లో వాటిని విలీనం చేసేందుకు తనదైన శైలిలో ధైర్యసాహసాలతో ముందుండి సంస్థానాలన్నింటిని భారతదేశంలో కలిపి ఐక్య భారతావనిగా చేశారన్నారు. భారత స్వతంత్ర పోరాటంలో ఎక్కడా లేని ధైర్యసాహసాలు చూపగలిగిన ధైర్యసాలి పటేల్ అన్నారు. పటేల్ న్యాయవాదవృత్తి_ని చేపట్టి తన వృత్తిలో నీతి, న్యాయాన్ని అనుసరించేవాడన్నారు. గాంధీ స్ఫూర్తితో స్వతంత్ర ఉద్యమంలో జైలుశిక్షకూడా అనుభవించారన్నారు. ఆయన చూపిన ధైర్యసాహసాల స్ఫూర్తితో ప్రజలందరూ దేశభక్తితో మెలగాలన్నారు. ఈకార్యక్రమంలో కార్యదర్శి శీనయ్య, సచివాలయ సిబ్బంది నరేంద్ర, నారాయణ , నాయకులు మలిరెడ్డి విజయకుమార్‌రెడ్డి, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## ఆధ్యాత్మిక కేంద్రం అభివృద్ధికి శేఖరన్న కృషి



**వింజమూరు, అక్టోబర్31, ప్రభాతవార్త:** ఉదయగిరి నియోజకవర్గంలో ఆధ్యాత్మిక కేంద్రంగా విలసిల్లుతున్న నల్లగొండ్ల లక్ష్మీనర్సింహస్వామి ఆలయం అభివృద్ధికి ఉదయగిరి ఎమ్మెల్యే మేకపాటి చంద్రశేఖర్‌రెడ్డి కృషి చేస్తున్నారని సర్పంచ్ అన్నపురెడ్డి ప్రమీల పేర్కొన్నారు. వింజమూరు మండలానికి తలమానికంగా నిలిచిన లక్ష్మీనర్సింహస్వామి ఆలయంతోపాటు గ్రామంలో నూతనంగా ఏర్పాటు చేయనున్న ఆంజనేయస్వామి విగ్రహ ఏర్పాటుకు ఎమ్మెల్యే శేఖర్‌రెడ్డి, నియోజకవర్గ ప్రచార కార్యదర్శి శాంతకుమారిలు తమవంతుగా లక్షరూపాయల నగదును అందించారు. గ్రామంలో పరిష్కారం కాని పలు పనులకు ఎమ్మెల్యే వెంటనే నిధులు మంజూరు చేసి అభివృద్ధి పనులను ప్రారంభించేలా చేయడం అభినందనీయమన్నారు.

## ప్రహరీగోడ వివాదంపై విచారణ



**అనంతసాగరం, అక్టోబర్31, ప్రభాతవార్త:** అనంతసాగరం మండలం సోమశిల గ్రామంలో ని మండల పరిషత్ ప్రనాథమిక పాఠశాలలో ప్రధానమార్గంను నాడు-నేడు పనుల్లో భాగంగా మూసివేసి ప్రహరీగోడ ఏర ఆపటు చేయడంతో గ్రామస్తుల ఫిర్యాదు మేరకు సోమవారం మండల విద్యాశాఖాధికారి ఎం.బాలకృష్ణారెడ్డి విచారణ చేపట్టారు. ఈసందర్భంగా ఆయన విద్యాకమిటీ చైర్మెన్, సభ్యుల వద్ద వివరాలను సేకరించారు. అనంతరం గోడ వివాదం పై గ్రామస్తులతో చర్చించిన ఆయన మాట్లాడుతూ విద్యాకమిటీ, గ్రామస్తుల వద్ద వివరాలు సేకరించామని, నివేదికను తయారు చేసి జిల్లా విద్యాశాఖాధికారి దృష్టికి తీసుకెళ్ళి సమస్యను పరిష్కరిస్తామన్నారు. అనంతరం జిల్లిపరిషత్ ఉన్నతపాఠశాలను తనిఖీ చేసి రికార్డులను, మధ్యాహ్న భోజనం, నాడు-నేడు పనులను పరిశీలించిన ఆయన పనులను వేగవంతం చేయాలన్నారు. ఈకార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు సుబ్బరాయుడు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా సర్దార్ వల్లభాయి పటేల్ జయంతి



**బుచ్చి అక్టోబర్ 31 ప్రభాతవార్త** బుచ్చిరెడ్డిపాళెం ఎంపిడిఒ కార్యాలయంలో ఉక్కుమనిసి సర్దార్ వల్లభాయి పటేల్ జయంతి వేడుకలు నిర్వహించారు.ఎంపిపి మన్నెపల్లి శ్రీనివాసులు,ఎపిడిఒ నరసింహారావు,ఎంఇఒ దిలీప్‌కుమార్ ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళుర్పించారు.ఈ సందర్బంగా వారు మాట్లాడుతు సర్దార్ వల్లభాయి లాంటి వ్యక్తి నేటి తరానికి ఆదర్శమని వారు సూచించారు.565 సంస్దానాలను దేశంలో విలీనం చేసిన గొప్ప వ్యక్తి ఉక్కమనిసి సర్దార్ వల్లభాయి పటేల్ అని వారు కొనియాడారు.క్విట్ ఇండియా ఉద్యమంలో కీలకపాత్ర పోషించిన గొప్ప వ్యక్తి అని కొనియాడారు.ఈ సందర్బంగా ఆయనకు ఘనంగా నివాళులర్పించారు. ఇఒపిఆర్‌డి పెంచలశ్యామ్,ఆనంద్‌రావు,కార్యాయ సిబ్బంది పాల్గోన్నారు.

## విశ్వనాధరావుపేటలో ఫ్యామిలీ ఫిజిషియన్ సేవలు




**బిట్రగుంట, అక్టోబరు 31 ప్రభాతవార్త** బోగోలు మండలం విశ్వనాధరావుపేట 1వ సచివాలయ పరిధిలో సోమవారం గ్రామ పంచాయతీ కార్యాలయంలో ఫ్యామిలీ ఫిజిషియన్ కార్యక్రమాన్ని నిర్వహించారు. కోవూరుపల్లి ప్రాథమిక వైద్యాధికారిణి డాక్టర్ సీమాతబసు ఆధ్వర్యంలో 104 సిబ్బంది, ఎఎన్‌యంలు, ఆశా వర్కర్లు వివిధ రుగ్మతలతో బాధపడుతున్న రోగులకు వైద్య పరీక్షలు నిర్వహించి మందులను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ గండూరు మంజుల, పంచాయతీ కార్యదర్శి ఎస్.కె.మహబూబ్‌బాషా, విఆర్వో మల్లికార్జునరావు, వైసిపి నేత గండూరు శ్రీనివాసులు, ఉపసర్పంచ్ పెండ్లి వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

## శివాలయాలలో భక్తుల సందడి



**బిట్రగుంట, అక్టోబరు 31 ప్రభాతవార్త** బోగోలు మండలంలోని శివాలయాలలో కార్తీక మాసం సందర్భంగా కార్తీక తొలి సోమవారం పురస్కరించుకొని భక్తుల సందడి కనపడింది. విశ్వనాధరావుపేటలోని రామలిం గేశ్వర స్వామి దేవస్థానంలో, రామస్వామిపాళెంలోని విశ్వేశ్వర రామలింగేశ్వర స్వామి దేవస్థానంలో శివునికి ప్రత్యేక అభిషేకాలు నిర్వహించారు. అనంతరం ఉపవాసాలు వున్న భక్తులు ఆలయాలలో కార్తీక దీపాలు వెలిగించారు. రామస్వామిపాళెంలోని విశ్వేశ్వర రామలింగేశ్వరస్వామి ఆలయ వ్యవస్థాపక అధ్యక్షులు బత్తుల రవి చంద్ర ఆధ్వర్యంలో భక్తులకు తీర్ధప్రసాదాలు అందజేశారు.

## భారీ వర్షాల సందర్బంగా తీర ప్రాంతాలలో రెడ్‌ఎలెర్ట్ ప్రకటించిన రెవెన్యూ శాఖ

**బిట్రగుంట, అక్టోబరు 31 ప్రభాతవార్త** బోగోలు మండలంలో సోమవారం నుండి నాలుగు రోజుల పాటు బంగాళాఖాతంలో ఏర్పడిన అల్పపీడనం ప్రభావం వల్ల భారీ నుంచి అతి భారీ వర్షాలు కురవనున్న నేపధ్యంలో తీర ప్రాంతాలలో ప్రజల్ని అప్రమత్తం చేసేందుకు రెవెన్యూ శాఖ హెచ్చరికలు జారీ చేసింది. అవసరమైతే జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు కంట్రోల్ రూమ్‌ను కూడా ఏర్పాటు చేయనున్నట్లు మండల తహశీల్దార్ లక్ష్మీనారాయణతెలిపారు. విఆర్వోలు, సచివాలయ సిబ్బంది, వాలంటీర్లు ప్రజలకు అందుబాటులో వుండాలని ఆయన సూచించారు. కాగా సోమవారం సాయంత్రం నుండి మండలంలో భారీ వర్షాలు పడుతున్నాయి.

## నిరుపేద విద్యార్థికి సంయుక్త సేవా సంస్థ చేయూత

**కావలి రూరల్, అక్టోబరు 31 ప్రభాతవార్త** కావలి పట్టణంలోని సంయుక్త సేవా సంస్థ ఉచిత కుట్టు శిక్షణా కేంద్రంలో సోమవారం కావలి తుఫాన్‌నగర్‌కు చెందిన నిరుపేద విద్యార్థిని రీహనా కు కళాశాల ఫీజు నిమిత్తం సంస్థ సభ్యుల సహకారంతో 8 వేలరూపాయలు,నూతన వస్త్రాలకు 1500రూపాయలు మొత్తం 9 వేల రూపాయలను అందజేశారు. సంస్థ సభ్యులు, విశ్రాంత ప్రధానోపాధ్యాయులు అజిత్‌బాబు, వ్యవస్థాపక అధ్యక్షులు గంగ పట్నం సురేంద్రలు విద్యార్థినికి నగదు అందజేశారు. అజిత్‌బాబు మాట్లాడు



తూ రీహనా ఆర్థికపరిస్థితి బాగా లేనందున 10వ తరగతి వరకు చదివి ఆపివే సిందన్నారు. సంయుక్త సేవా సంస్థ నడుపుతున్న ఉచిత కుట్టు శిక్షణా కేంద్రంలో శిక్షణ తీసుకునేందుకు చేరిందన్నారు. చదివిస్తే చదువుకుంటానని సురేంద్రకు తెలియజే యడంతో ప్రైవేట్ కళాశాలలో ఇంటర్మీడి యట్ చేర్పించడం జరిగిందన్నారు. ఆ అమ్మాయి కళాశాల ఫీజు చెల్లించేందుకు సంస్థ సభ్యులకు తెలియజే యడంతో వెంటనే స్పందించి సహాయం అందజేసిన డాక్టర్ కొత్త వంశీకృష్ణ, డాక్టర్ కొత్త అమూల్య రవికుమార్, సాయి సౌమ్యరెడ్డి, జి.కళ్యాణి, యం.అజిత్‌బాబు, శాంతి వర్దన్‌లకు ధన్యవాదాలు తెలియజేశారు.

## డాక్టర్ రామస్వామిని సత్కరించిన మాజీ మున్సిపల్ చైర్‌పర్సన్ దంపతులు

**కావలి, అక్టోబరు 31 ప్రభాతవార్త** కావలి పట్టణంలోని డాక్టర్ రామస్వామి సూపర్ స్పెషాలిటీ వైద్యశాల చైర్మన్, ప్రముఖ ఆర్థో సర్జన్ డాక్టర్ మంచికంటి రామస్వామిని కావలి మాజీ మున్సిపల్ చైర్‌పర్సన్ పోతుగంటి అలేఖ్య, ఆమె భర్త శ్రీకాంత్ దంపతులు ఘనంగా సత్కరించారు. ఆయన వైద్యశాలకు వెళ్లి దుశ్శాలువాతో డాక్టర్ రామస్వామిని సత్కరించి పూలబొకెను అందజేసి అభినందించారు. ఈ సందర్బంగా పోతుగంటి అలేఖ్య మాట్లాడారు. రాష్ట్ర గవర్నర్ విశ్వభూషణ్ హరిచందన్ చేతుల మీదుగా డాక్టర్ రామస్వామి బంగారు పతకాన్ని , అవార్డుని అందుకోవడం గర్వ



కారణమన్నారు. కావలి పట్టణ, పరిసర ప్రాంతాల ప్రజలకు డాక్టర్ రామస్వామి సూపర్ స్పెషాలిటీ వైద్యశాల ఓ వరమన్నారు. కొవిడ్-19 విపత్కర పరిస్థితులలో ప్రాణాలను సైతం లెక్కచేయకుండా కరోనా బాధితులకు రౌండ్‌దిక్లాక్ సేవలందించిన డాక్టర్ రామస్వామి అని కొనియాడారు. జిల్లా కలెక్టర్, రెడ్‌క్రాస్ సంస్థ డాక్టర్ రామస్వామి సేవలను గుర్తించి ఈ జిల్లా నుంచి ఏకైకడాక్టర్‌గా ఎంపిక చేయడం కావలికి గర్వకారణమ న్నారు.ఆయన మరెన్నో ఉత్తమ అవార్డులు అందుకొని ప్రాణదాతగా ప్రజల హృదయాలలో చెరగని ముద్ర వేసుకోవాలని కోరారు. వైశ్య యువ వ్యాపారనేతలు గాదంశెట్టి మధు, ఓరుగంటి సురేష్, ఓరుగంటి రామకృష్ణ, చెన్నా కొండలు, మంచికంటి మురళి, వేమా రమేష్, పబ్బిశెట్టిబాల పాల్గొని అభినందించారు.

## కండలేరులో 53.353 టీయంసీల నీటిమట్టం

**కండలేరుడ్యాం(రాపూరు), అక్టోబరు 31 ప్రభాతవార్త** మండలంలోని కండలేరు జలాశయంలో సోమవారం ఉదయానికి 53.353 టీయంసీల నీటిమట్టం నమోదు అయినట్లు కండలేరు ఇంజనీరింగ్ అధికారులు తెలిపారు. ఇందులో సోమశిల కండలేరు వరద కాలువ ద్వారా జలాశయంలోకి 1130 క్యూసెక్కులు, వరదనీటి రూపేణా 500 క్యూసెక్కులు చోప్పున మొత్తం 1630 క్యూసెక్కులనీరు ఇన్‌ఫ్లోగా వుండగా జలాశయం నుండి లోలెవల్ స్లూయిస్ నుండి 214క్యూసెక్కులు, హైలెవల్ కెనాల్ నుండి 200 క్యూసెక్కుల నీరు,హెడ్ రెగ్యులేటర్ నుండి సత్యసాయి గంగ కాలువలోకి 1700క్యూసెక్కుల నీరు, పిన్నేరు వాగుకు 150 క్యూసెక్కులు, 1 వ బ్రాంచి కెనాల్‌కు 25 క్యూసెక్కుల చోప్పున మొత్తం 2289 క్యూసెక్కుల నీరు అవుట్ ఫ్లోగా వెలుతున్నట్లు తెలిపారు.

## భారతదేశాన్ని దృఢమైన దేశంగా నిలిపిన దీశాలి సర్దార్ పటేల్




**కావలి, అక్టోబరు 31 ప్రభాతవార్త** 565 సంస్థానాలను ఏకం చేసి భారతదేశాన్ని దృఢమైన దేశంగా నిలిపిన దీశాలి సర్దార్ వల్లబాయ్‌పటేల్ అని శ్రీ చైతన్య డిగ్రీ కళాశాల బాధ్యులు తెలిపారు. జాతీయ సమైక్యతా దినోత్సవం సందర్బంగా సోమవారం సర్దార్ వల్లబాయ్ పటేల్ జయంతిని శ్రీ చైతన్య డిగ్రీ కళాశాల ఎన్‌ఎస్‌ఎస్ యూనిట్, నెహ్రూ యువ కేంద్రం ఆధ్వర్యంలో నిర్వహించారు. రన్ ఫర్ యూనిటీ భారీ ర్యాలీని పట్టణంలో జరిపారు. కావలి పట్టణ ట్రంకురోడ్డులోని శివాజీ బొమ్మ, ఎన్టీఆర్ కూడలి వరకు ఈ ర్యాలీ సాగింది. విద్యార్థిని, విద్యార్థులు మానవహారంగా నిలబడి జాతీయ సమైక్యత ప్రతిజ్ఞ చేశారు. ఈ సందర్బంగా జరిగిన కార్యక్రమంలో కళాశాల డైరెక్టర్ పి.జానకిరాం, కళాశాల ప్రిన్సిపాల్ పివిఆర్, ఎన్‌ఎస్‌ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్స్ పి.వి.సాయితేజ, ఉదయ్‌భాస్కర్, నెహ్రూ యువ కేంద్ర వాలంటీర్ రమేష్‌బాబు, అద్వి ఫౌండేషన్ సభ్యులు షఫి, యోగానంద్, విజయ్‌లు పాల్గొని మాట్లాడారు. సర్దార్ పటేల్ దేశ మొదటి హోం మంత్రిగా, ఉపప్రధానిగా పనిచేసి ఆ పదవులకే వన్నెతెచ్చారన్నారు. ఉక్కు మనిషిగా పేరు తెచ్చుకున్నారన్నారు. ఆయన జయంతిని నిర్వహించడం మన బాధ్యత అన్నారు. నేటి యువతరానికి ఆయన గొప్పతనాన్ని తెలియజేసేందుకే ఈ కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగిందన్నారు.

## సీజనల్ వ్యాధులతో తల్లడిల్లుతున్న ప్రజలు...అందుబాటులో లేని వైద్యులు



**కావలి, అక్టోబరు 31 ప్రభాతవార్త** సీజనల్ వ్యాధులతో ప్రజలు తల్లడిల్లిపోతున్నారని వైద్యులు, ఆరోగ్య సిబ్బంది అందుబాటులో వుండటం లేదని దళిత సంఘర్షణ సమితి జిల్లా అధ్యక్షులు ఎస్.మల్లి ఆరోపించారు. ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలలో డాక్టర్లు, సిబ్బంది రౌండ్‌దిక్లాక్ వైద్య సేవలందించాలని డిమాండ్ చేస్తూ ఆర్డీవో కార్యాలయ ఆవరణలో సోమవారం దళిత సంఘర్షణ సమితి ఆధ్వర్యంలో ధర్నా కార్యక్రమం చేపట్టారు. కావలి ఆర్డీవో శీనానాయక్‌కు వినతి పత్రం అందజేసి మాట్లాడారు. ఇటీవల కురిసిన వర్షాలకు గ్రామాలలో, పట్టణాల్ని సీజనల్ వ్యాధులు చుట్టుముట్టాయన్నారు. చిన్నచిన్న గుంతలలో నీరు నిలబడిపోవడంతో దోమల ఉధృతి పెరిగిందన్నారు. దగ్గు, జలుబు,జ్వరం తదితర అంటు వ్యాధులతో ప్రతి గ్రామంలో 75 శాతం మంది మూలనపడ్డారన్నారు. పంచాయతీలలో నిధులు లేవని పరిశుభ్రతను గాలికొదిలేశారన్నారు. డాక్టర్లు, వైద్య సిబ్బంది ప్రతి ఇంటికి వెళ్లి సర్వే చేసి అంటువ్యాధులు సోకిన పేద ప్రజలకు మందులు అందజేసి ఆరోగ్యాంధ్రప్రదేశ్‌గా కాపాడాలని ఆయన డిమాండ్ చేశారు. ఆరోగ్య కేంద్రాలలో డాక్టర్లు చుట్టపుచూపుగా వచ్చి సంతకాలు పెట్టి బయోమెట్రిక్ వేసి పత్తా లేకుండా పోతున్నారని దుయ్యబట్టారు. ప్రతి ప్రభుత్వ వైద్యశాల 24 గంటలు పనిచేసేలా చర్యలు చేపట్టాలన్నారు. కావలి ఏరియా వైద్యశాలలో ఎక్కువ మందులు సరఫరా చేసి డాక్టర్లు అందుబాటులో వుండేలా చర్యలు తీసుకోవాలని కోరారు. జరుగుమల్లి విజయరత్నం, ఎ.శ్రీకాంత్, నారుబోయిన లక్ష్మీనర్సు, జె.ప్రభాకర్, ఎస్.ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

## నాణ్యత లేని భోజనంతో అనారోగ్యపాలవుతున్న విద్యార్థులు



**కావలి, అక్టోబరు 31 ప్రభాతవార్త** కావలి మున్సిపాల్టీ పరిధిలోని ముసునూరు 15వ వార్డు జిల్లా ప్రజా పరిషత్ ప్రాథమిక పాఠశాల విద్యార్థులకు నాణ్యత లేని భోజనం అందజేస్తూ విద్యార్థుల్ని అనారోగ్య పాలు చేస్తున్నారని సిపిఐ కావలి నియోజకవర్గ జాయింట్ సెక్రటరీ పి.బోసు ఆరోపించారు. కావలి సిపిఐ కార్యాలయంలో సోమవారం జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడారు. తాగునీటి సౌకర్యం లేక విద్యార్థులు తల్లడిల్లిపోతున్నారన్నారు. పాఠశాలలో విద్యార్థులకు ఏర్పాటు చేసే మధ్యాహ్న భోజనం నాణ్యత లోపించడంతో విద్యార్థులు కడుపు నొప్పితో బాధపడుతున్నారన్నారు. మెను ప్రకారం భోజనం పెట్టడం లేదన్నారు. వెంటనే ప్రభుత్వాధికారులు స్పందించి ఈ పాఠశాలలో తనిఖీ నిర్వహించి విద్యార్థులకు అన్ని వసతులు కల్పించి ఆదుకోవాలని డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో సిపిఐ నాయకులు నాగరాజు, చేవూరు కొండయ్య తదితరులు పాల్గొని మాట్లాడారు.

## ఘనంగా ఐక్యతా ర్యాలీ



**కోవూరు,అక్టోబర్31 ప్రభాతవార్త :** మాజీ హోమ్ శాఖ మంత్రి, అన్ని సంస్థానాలను అకే తాడికి తెచ్చేలా కృషి చేసిన మహనీయుడు సర్దార్ వల్లభభాయ్ పటేల్ జయంతి సందర్భంగా స్థానిక కోవూరు గ్రామ పంచాయతీ కార్యాలయంలో ఆయన చిత్రపటానికి పూలమాల వేసి నివాలులరి ్పంచారు. ఈ సందర్భంగా అధికారులు ప్రజా ప్రతినిధులు మాట్లాడుతూ సర్దార్ వల్లభభాయ్ పటేల్ జీవితం ఆదర్శనీయమన్నారు. భారత దేశానికి ప్రప్రథమ హోమ్ శాఖ మంత్రిగా పనిచేసి ఐక్యతను పెంపొందించడానికి ప్రత్యేకంగా కృషి చేసిన మహనీయుడు ఆయనే అన్నారు. ఆయన జయంతి రోజున ఐక్యతా దినోత్సవాన్ని జరుపుకోవడం ఆనవాయితీ వస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా వ్యవసాయ సలహా మండలి చైర్మన్ నిరంజన్‌బాబురెడ్డి, జెడ్పీటీసీ సభ్యురాలు శ్రీలత, గ్రామ సర్పంచ్ విజయ, ఎంపీడీవో శ్రీహరి, ఎంపీటీసీ సభ్యులు రాజగోపాల్, పంచాయతీ కార్యదర్శి శివకుమార్, ఉపాధ్యాయులు వెంకటేశ్వర్లు, నేతలు అనూప్‌కుమార్‌రెడ్డి, నాగరాజు, వార్డు సభ్యులు , తదితరులు ఉన్నారు.

## జనసైనికుల ఆధ్వర్యంలో 15 వేలు వితరణ

**కోవూరు,అక్టోబర్31 ప్రభాతవార్త :** కోవూరుకు చెందిన సుమలత కుమారుడు ప్రమాదవశాత్తు కుడి చెయ్యికి భారీ స్థాయిలో ప్రమాదం జరిగింది. ఆపరేషన్ నిమిత్తం 70 వేలు ఖర్చు అవుతుందని వైద్యులు చెప్పడంతో ఈ విషయం తెలుసుకున్న కోవూరు జనసైనికులు, నియోజకవర్గ నాయకులు చప్పిడి శ్రీనివాసులురెడ్డి, ఐటీ జనసేన విభాగం తమవంతుగా సోమవారం పార్టీ కార్యాలయంలో 15 వేల



రూపాయలను సుమలతకు అందజేశారు. ఈ సందర్భంగా ఆమె జన సైనికులకు తమ కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కోవూరు మండల జనసేన అధ్యక్షుడు షేక్. అల్తాఫ్, ఉపాధ్యక్షులు వెంకటేష్, జనసైనికులు మురళి, పవన్‌సాయి, దిలీప్, రఘు, సతీష్, వాసులు ఉన్నారు.

## ప్రతి ఒక్కరూ జాతీయ భావం కలిగి ఉండాలి



**నెల్లూరు టౌన్, అక్టోబరు 31, ప్రభాతవార్త:** ప్రతి ఒక్కరూ జాతీయ భావం కలిగి ఉండాలని అందుకు ప్రతి ఒక్కరూ సమిష్టిగా కృషి చేయాలని ప్రిన్సిపాల్ టి.కామేశ్వరి పిలుపునిచ్చారు. నెల్లూరు ఆటోనగర్‌లోని ఆంధ్రప్రదేశ్ మైనారిటీ బాలుర గురుకుల పాఠశాలలో సర్దార్ వల్లభాయ్ పటేల్ జయంతి సందర్భంగా శనివారం ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ టి.కామేశ్వరి మాట్లాడుతూ మన దేశంలో ఎన్నో మతాలు, కులాలు ఉన్నప్పటికీ జాతి మొత్తాన్ని ఏకతాటిపై నిలిపే దేశ ఔన్నత్యం ఎంతో గొప్పదన్నారు. ప్రజల్లో జాతీయ భావాన్ని నింపేందుకు గాను ప్రతి ఒక్కరూ కృషి చేయాలన్నారు. తన నాయకత్వ, లక్షణాలతో, ఉక్కు సంకల్పంతో ఆనాటి ఉప ప్రధాని, హోం శాఖ మంత్రి సర్దార్ వల్లభాయ్ పటేల్ విలీనం చేశారన్నారు. రాష్ట్రాలకు సర్వ హక్కులు కల్పిస్తూనే దేశమంతా ఐక్యతగా ఉండే విధంగా రాజ్యాంగాన్ని రచించిన బాబా సాహెబ్ అంబేద్కర్‌ను ఈ సందర్భంగా స్మరించుకోవడం ఆవశ్యకరమన్నారు. ముఖ్యంగా యువత ఇతర దేశాలకు వెళ్లినా, ఎన్ని బాషలు నేర్చినా అవసరమైన సందర్భంలో భారతదేశ సమగ్రతను, సౌభ్రాతత్వాన్ని, ఔన్నత్యాన్ని కాపాడడానికి సదా సిద్ధంగా ఉండాలన్నారు. విద్యార్థులు వేసిన సర్దార్ వల్లబాయ్ పటేల్ వేషధారణ అందరినీ అలరించింది. విద్యార్థులకు వ్యాసరచన, వక్తృత్వ పోటీలు నిర్వహించి విజేతలకు బహుమతులు అందదించారు. ఈ కార్యక్రమంలో బోధన, బోధనేతర సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

## అరవ రోజు అయ్యప్ప స్వాములకు అన్నదానం

**రాపూరు, అక్టోబరు 31 ప్రభాతవార్త** మండల కేంద్రమైన రాపూరులోని శ్రీశ్రీశ్రీ మహావిష్ణువు, శ్రీశ్రీశ్రీ అయ్యప్ప స్వామి వారి ఆలయంలో కార్తీకమాసం సందర్బంగా అయ్యప్ప స్వాములకు నిర్వహిస్తున్న అన్న దానం అరవ రోజైన సోమవారం నిర్వహించారు. ఉదయంస్వామి వారి ఆలయంలో శ్రీ మహావిష్ణువుకు, శ్రీ అయ్యప్ప స్వామి వారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరంపెద్ద ఎత్తున్న భక్తులు ఆయ్యప్ప మాలా ధారణ చేసుకున్నారు. మద్యాహ్నం స్వామి వార్లకు పూజలు నిర్వహించిన అనంతరంమాలాధరణ చేసిన ఆయ్యప్ప స్వాములకు, గోవింద స్వాములకు అన్నదానం నిర్వహించారు. మూడవ రోజు అయ్యప్ప స్వాములకుగోవింద స్వాములకు మద్యాహ్నం బిక్ష కార్యక్రమానికి ఉభయదాతలుగా రాపూరు ఆర్టీసి డిపోలో ఎ.డి.సగాపనిచేస్తున్న అకిలివలస గ్రామానికి చెందిన దేగా రవీంధ్రా రెడ్డి, దేవమ్మ దంపతలు వ్యవహరించారుపెద్ద ఎత్తున స్వాములు ఈ కార్యక్రమంలో పాల్గోని మద్యాహ్నం బిక్ష స్వీకరించారు.

## రాపూరు తహశిల్దార్‌గా శ్యాంసుదర్ రాజు

**రాపూరు, అక్టోబరు 31 ప్రభాతవార్త** రాపూరు మండల నూతన తహశిల్దార్‌గా శ్యాంసుందర్ రాజు సోమవారం పదవీ భాద్యతలు స్వీక రించారు.గతంలో ఇక్కడ పనిచేస్తున్న పద్మావతి సెలవులో వుండటంతో ఆమె స్థానంలో శ్యాంసుందర్ రాజును నియమించారు.గతంలో శ్యాంసుందర్ రాజు రాపూరులో రెవెన్యూ ఇనస్పెక్టర్‌గా, డిప్యూటీ తహశిల్దార్‌గా పనిచేశారు. దీంతో ఆయనకురాపూరు మండలంపై పూర్తిగా అవగాహన వుంది. నూతనంగా భాద్యతలు స్వీకరించిన తహశిల్దార్ శ్యాంసుందర్ రాజును పలువురు విఆర్ఓలు,కార్యలయం సిబ్బంది కలసి అభినందనలు తెలిపారు.



## కోనలో నృసింహుని నిత్యాన్నదానానికి రూ.1,00,116 విరాళం

**పెంచలకోన(రాపూరు),అక్టోబరు 31ప్రభాత వార్త** ప్రముఖ పుణ్యక్షేత్రమైన పెంచలకోనలోని శ్రీపెనుశిల లక్ష్మీనృసింహ స్వామి వారి అన్నదానానికి రూ.1,00,116ల విరాళం అందించారు. సోమవారం కడపజిల్లా, నందలూరు గ్రామానికి చెందిన మొదపోతుల సిద్దమ్మ,వారి కుమారుడు రాము, వారి ధర్మపత్ని సుభాషిణీలు



స్వామి వారి నిత్యన్న దానానికి రూ. 1,00, 116 విరాళాన్ని ఆందజేశారు. స్వామి వారి నిత్యన్నదానానికి విరాళం అందజేసిన దాతలకు స్వామి వారి చిత్రపఠాన్ని, తీర్థ ప్రసాదాలను ఆలయ సిబ్బంది ఆందజేశారు.

## రాపూరు పెద్ద చెరువులో చేపల వివాదం

**రాపూరు, అక్టోబరు 31 ప్రభాతవార్త** మండల కేంద్రమైన రాపూరులోని పెద్ద చెరువులో చేపలు పట్టుకునే విషయంలో వివాదం నెలకోంది.చేపల చెరువులో 300 మంది మత్స్యకారులు సభ్యులుగా వుండగా వారిని కాదని సొసైటీ ఛైర్మన్ సొసైటీతో సంభందం లేని వారిని తీసుకువచ్చి చేపలు వదలడంతో అలా వదిలిన వారు సభ్యులను చేపలు పట్టుకోనికుండాఅడ్డుకున్నారు. దీంతో సభ్యులు కూడా చేపలు వదిలిన వారిని చేపలు పట్టుకోనివ్వ లేదు. దీంతో సొసైటీ ఛైర్మన్‌కోందరిపై ఆదివారం రాత్రి కోంత మంది సభ్యులపై పోలీస్ స్టేషన్‌లో కేసు పెట్టారు. దీంతో పెద్ద ఎత్తున సొసైటీసభ్యులు ఆదివారం రాత్రి స్టేషన్ వద్దకు చేరుకోని ఆందోళన నిర్వహించారు. దీంతో సోమవారం ఉదయం నెల్లూరుమత్స్యశాఖ డెవలప్ మెంట్ అధికారి సురేష్ బాబు రాపూరు చెరువు వద్దకు చేరుకోని విచారణ నిర్వహించారు. దీనిపైతాము జిల్లా అధికారులకు నివేధిక పంపుతామని, జిల్లా అధికారులు ఆదేశాలు వచ్చేంత వరకు ఎవ్వరూ చేపలు పట్టేందుకు వీలు లేదని ఆయన ఇరువర్గాల వారికి సూచించారు.

## వైభవంగా తోలి కార్తీక సోమవారం పూజలు

**రాపూరు, అక్టోబరు 31 ప్రభాతవార్త** తోలి కార్తీక సోమవారం పర్వదినాన రాపూరు మండలంలోని శైవక్షేత్రాలు శివ నామస్మరణతో మారుమోగాయి .రాపూరుకు సమీపంలోని వెలుగోండలలో వున్న సిద్ధలయ్య కోన, అకిలివలసకు సమీపంలోని కోండలలో వున్నమామిడి కోనలో వున్న శివలింగం వద్దకు చేరుకున్న భక్తులు అక్కడ పారుతున్న ఏటిలో కార్తీక స్నానాలు



ఆచరించిఅక్కడ వున్న శివలింగాలకు భక్తితో పలు రకాలైన ద్రవ్యాలతో అభిషేకాలు పూజలు నిర్వహించారు. రాపూరులోని పూరతన రామనాధేశ్వర స్వామి ఆలయంలో ఉదయం స్వామి వారికి ప్రత్యేకంగా అభిషేకాలు నిర్వహించారు.సాయంత్రం పెద్ద ఎత్తున భక్తులు ఆలయానికి చేరుకోని సాయంత్రం స్వామి వారికి దీపాలు వేలిగించి అకాశ దీపాలను వెలిగించిమొక్కులు తీర్చుకున్నారు.

## అల్లూరులో నేషనల్ యూనిటీ రన్



**అల్లూరు, అక్టోబరు 31 ప్రభాతవార్త** సర్దార్ వల్లబాయ్‌పటేల్ జయంతిని పురస్కరించుకొని అల్లూరు మండల ప్రజా పరిషత్ కార్యాలయం నుండి సోమవారం ఎంపిడివో శ్రీదేవి ఆధ్వర్యంలో అధికారులు, విద్యార్థులు, సచివాలయ సిబ్బంది నేషనల్ యూనిటీ రన్‌ను నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంపిడివో శ్రీదేవి మాట్లాడుతూ భారతరత్న సర్దార్ వల్లబాయ్‌పటేల్ జయంతిని పురస్కరించుకొని ఆజాదీకా అమృత ఉత్సవాలలో భాగంగా యూనిటీ రన్ నిర్వహించామన్నారు. ఉక్కు మనిషి సర్దార్ వల్లబాయ్ పటేల్ దేశానికి చేసిన సేవలు కొనియాడారు. అనంతరం జరిగిన ర్యాలీలో అధికారులు, విద్యార్థులు నినాదాలు చేశారు. పాత బస్టాండ్ సెంటర్ వద్ద మానవహారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కమిషనర్ పణికుమార్, ఇవోపిఆర్‌డి పెంచల వీరేంద్ర, ఎంఇవో నాగేశ్వరరావు, ఎంపిడివో కార్యాలయ సిబ్బంది, పంచాయతీ సెక్రటరీలు, విద్యార్థులు పాల్గొన్నారు.

## గడపగడలో అపూర్వ ఆదరణ



**ఉదయగిరి అక్టోబర 31 ప్రభాతవార్త** ఉదయగిరి నియోజకవర్గంలో జరుగుతున్న గడగడప కార్యక్రమంలో ఎమ్మెల్యే మేకపాటి చంద్రశేఖర్‌రెడ్డి పాల్గొన్నారు. ఈకార్య క్రమంలో ఆయన మాట్లాడుతు రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి అమలు చేస్తున్న సంక్షేమ అభివృద్ధి పాలనకు గడగడపలో ప్రజల నుండి అపూర్వ ఆదరణ లభిస్తుందని తెలిపారు. సోమవారం ఉదయగిరి మండలం సంజీవరాజుపల్లి, జి చెరువుపల్లి గ్రామాలలో ప్రభుత్వ అధికారులతో కలిసి గడగడపకు మన ప్రభుత్వం కార్యక్రమాన్ని ఎమ్మెల్యే నిర్వహించారు. అలాగే ఇటీవల జరిగిన రైలు ప్రమాదంలో కాలు కోల్పోయిన బడబాగ్ని కేశవరావు కుటుంబానికి 10 వేల రూపాయాలు ఆర్దిక సహాయం అందించారు. అనంతరం సంజీవరాజు పల్లి గ్రామంలో ఉక్కు మనిషి దివంగత సర్దార్ వల్లబాయి పటేల్ జయంతిని పురస్కరించుకొని ఎమ్మెల్యే మేకపాటి చంద్రశేఖర్‌రెడ్డి ఆయన చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. ఆయా గ్రామాలలో పర్యటించిన ఎమ్మెల్యే రాష్ట్ర ప్రభుత్వం నుండి ప్రజలకు అందిన సంక్షేమ పథకాల కరపత్రాలను ఇంటింటికి వెళ్లి గ్రామస్తులకు అందజే శారు. ఈకార్యక్రమంలో నియోజకవర్గ ప్రచార కార్యదర్శి శాంతికుమారి, ఎంపిపి మూలే పద్మజా వినయ్‌రెడ్డి, ఎంపిడిఓ ఐజాక్ ప్రవీణ్, ఎంఇఓ మస్తాన్‌వలి, వైసిపి మండల కన్వీనర్ అక్కి భాస్కర్‌రెడ్డి, సొసైటీ ఛైర్మన్ మూలే వినయ్‌రెడ్డి, మాజీ కన్వీనర్ మూలే సుబ్బారెడ్డి, మాజీ సర్పంచ్ అక్కుల రెడ్డి, గ్రామానికి చెందిన వైసిపి నాయకులు సంజీవరాజు, కత్తి వెంకటరమణయ్య, కత్తి పెదతిరిపాలు, కత్తి నరసింహులు, కత్తి చిన్నబ్బాయ్య, కంపారాజు నరేష్, మండలంలోని అధికారులు, సచివాలయ ఉద్యోగులు, గ్రామ వాలింటరీలు తదితరులు పాల్గోన్నారు.

## శివాలయానికి పోటెత్తిన భక్తులు



**కోవూరు, అక్టోబర్31 ప్రభాతవార్త :** కోవూరులోని గాంధీ పార్కు సెంటర్‌లో వెలసి ఉన్న శ్రీ కామాక్షి సమేత మల్లికార్జునస్వామి దేవస్థానంలో కార్తీక మాసంలో వచ్చే ప్రథమ సోమవారం సందర్భంగా ప్రాత:కాలమునే స్వామివారికి ఆలయ ప్రధాన అర్చకులు విశ్వనాథం సుబ్బరామయ్య ఆధ్వర్యంలో రుద్రాభిషేక పూజలను సాంప్రదాయబద్ధంగా భక్తిశ్రద్ధలతో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భాన్ని పుస్కరించుకుని ఆలయాన్ని విద్యుద్దీపాలతో అత్యంత వైభవంగా అలంకరించారు. ఈ కార్యక్రమానికి ఉభయకర్తగా వ్యవహరించిన కోవూరు ఏఎంసీ ఛైర్మన్ రాధాకృష్ణారెడ్డి-విజయలక్ష్మి దంపతులు ఆధ్వర్యంలో భక్తులందరికీ ప్రసాద వితరణ కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ కార్యక్రమంలో చుట్టుపక్కల ప్రాంతాల నుంచి మహిళలు పెద్ద సంఖ్యలో పాల్గొని కార్తీక దీపాలు వెలిగించి పూజలు నిర్వహించారు.

## కార్యకర్తల కోసం కన్నీరు పెట్టుకున్న ఎమ్మెల్యే ప్రసన్న



**బుచ్చి అక్టోబర్ 31 ప్రభాతవార్త** బుచ్చిరెడ్డిపాలెం మండలంలోని దామరమడుగు, చెల్లాయపాళెం గ్రామంలో మృతి చెందిన కార్యకర్తల కుటుంబాలను కోవూరు ఎమ్మెల్యే నల్లపరెడ్డి ప్రసన్నకుమార్‌రెడ్డి పరామర్శించారు. మృతి చెందిన కార్యకర్తల కుటుంబస భ్యులు కన్నీరు... మున్నీరు విలపిస్తు తమ బాధను చెప్పుకోగా ఎమ్మెల్యే ప్రసన్నకుమార్‌రెడ్డి కూడా ఒకింత ఉద్వేగానికి గురై కన్నీటి పర్యంతమైయ్యాడు. దామరమడుగు గ్రామంలో గుండెపోటుతో



మృతి చెందిన ఏటా అశోక్‌కుమార్ కుటుంబానికి లక్షరూ పాయాలు, చెల్లాయపాళెం గ్రామంలో గుండెపోటుతో మృతి చెందిన అత్తిపాటి గోపి కుటుంబానికి లక్షరూపాయాలు వంతున ఆయన తన తండ్రి నల్లపరెడ్డి శ్రీనివాసులురెడ్డి ట్రస్టు పేరుతో వారికి అందించారు. ఈ సందర్భంగా ఆ కుటుంబాలను ఆయన ఓదార్చారు. ఆకుటుంబాలకు పార్టీ, తాను ఎప్పుడు అండగా ఉంటామని హామిఇచ్చారు. ఈకార్యక్రమంలో ఆయన వెంట వైసిపి నాయకులు, పలువురు అధికారులున్నారు.

## నిర్దిష్ట గడవు లోపు స్పందన ఫిర్యాదు పరిష్కరించండి



**నెల్లూరు కార్పొరేషన్, అక్టోబరు 31, ప్రభాతవార్త:** రాష్ట్ర ప్రభుత్వం ఉన్నత ఆశయాలతో నిర్వహిస్తున్న స్పందన వేదికలో అందే పిర్యాదుల పరిష్కారంలో నగరపాలక సంస్థ అన్ని విభాగాల సిబ్బంది నిబద్ధత పాటించి గడవులోపు సమస్యకు శాశ్వత పరిష్కారం అందించాలని ఇన్‌చార్జ్ కమిషనర్ చెన్నుడూ సూచించారు. కార్యాలయంలో సోమవారం జరిగిన స్పందన వేదికలో ముందుగా డయల్ యువర్ కమిషనర్ కార్యక్రమం ద్వారా ఉదయం 9:30 నుంచి 10:30 గంటల వరకు ప్రజల సమస్యలను ఫోన్ ద్వారా తెలుసుకుని సంబంధిత అధికారులకు ఇన్‌చార్జ్ కమిషనర్ సూచనలు జారీ చేశారు. అనంతరం ప్రజల నుంచి నేరుగా వినతి పత్రాలను స్వీకరించి గడవు లోపు పరిష్కరించాలని అధికారులను ఆదేశించారు. ప్రతి విభాగం ఉన్నతాధికారి తమకు సంబంధించిన ఫైళ్లు పెండింగులో లేకుండా జాగ్రత్తలు వహించాలని, సూచించిన గడవు లోపు సమస్యలు పరిష్కారం కావాలని ఇన్‌చార్జ్ కమిషనర్ స్పష్టం చేశారు. స్పందన వేదికలో డయల్ యువర్ కమిషనర్ ద్వారా 20, కార్యాలయం వేదికగా 28 విజ్ఞప్తులను అందుకున్నామని గడవు లోపు పరిష్కరించేందుకు కృషి చేస్తామని ఇన్‌చార్జ్ కమిషనర్ చెన్నుడు తెలిపారు. స్పందన వేదికలో అన్ని విభాగాల అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

## భక్తులతో కిటకిటలాడిన శివాలయాలు



**కావలి, అక్టోబరు 31 ప్రభాతవార్త** కార్తీక మాసంలో మొదటి సోమవారం రోజున భక్తులతో శివాలయాలు కిటకిటలాడాయి. కార్తీక దీపాల హోరులో ఆలయాలు మునిగిపోయాయి. కావలి పట్టణంలో వేంచేసి వున్న శ్రీ దుర్గాభ్రమరాంబ సమేత మల్లేశ్వరస్వామి (కావలి శివాలయం) ఆలయంలో ఉదయం నుంచి రాత్రి దాకా భక్తులు ఆలయ ప్రాంగణంలో కార్తీక దీపాలు వెలిగించి ప్రత్యేక పూజలు నిర్వహించారు. క్యూ పద్ధతిలో శివ పార్వతుల్ని దర్శించుకున్నారు. ఆలయ అనువంశిక అర్చకులు ఎ.ఆర్. శశిధర్‌గురుకుల్ భక్తులకు సౌకర్యాలు కల్పించి పూజలు చేశారు. పట్టణంలోని పలు ఆలయాలలో భక్తులు కార్తీక దీపాలు వెలిగించారు.

## జగన్‌కు ముఖ్యమంత్రిగా కొనసాగే నైతిక హక్కు లేదు




**నెల్లూరు అక్టోబర్ 31 ప్రభాతవార్త-హరనాధపురం** విశాఖ భూకుంబకోణంలో క్యాబినెట్ మినిస్టర్ ధర్మాన ప్రసాదరావు అవినీతికి పాల్పడినట్టు సిట్ బృందం నుండి సమాచారం అందినా అతనిపై చర్యలు తీసుకునే దైర్యంలేని జగన్‌మ్మోహన్‌రెడ్డి ముఖ్యమంత్రిగా కొనసాగే నైతిక హక్కు కోల్పోయారని, వెంటనే ఆయన ముఖ్యమం త్రి పదవికి రాజీనామా చెయాలని భారతీయ జనతాపార్టీ రాష్ట్ర అధికార ప్రతినిధి కర్నాటి ఆంజనేయరెడ్డి డిమాండ్ చేశారు. సోమవారం స్దానిక ఆపార్టీ ప్రధాన కార్యలయంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన పాల్గొని రాష్ట్ర ప్రభుత్వ తీరుపై మండిపడ్డారు. మూడు రాజధానుల పేరుతో ప్రాంతాల మధ్య విద్వేషాలు సృష్టించి ప్రజలను రెచ్చగొడుతున్నారని ఆరోపించారు. అసెంబ్లీ సాక్షిగా రాష్ట్ర ఆర్దిక పరిస్థితి బాగుందంటూ మబ్యపెట్టిన ముఖ్యమం త్రి రాష్ట్రాని అప్పులపాలు చేశాడని విమర్శించారు. రాష్ట్రంలోని ఏప్రాంతంలో అభివృద్ధి జరగలేదన్నారు. ద్విచక్రవాహనాల కొనుగోళ్ళ విషయంలో దేశవ్యాప్తంగా 25 శాతం కొనుగోళ్ళు పెరిగితే మన రాష్ట్రంలో 6.52శాతం తగ్గడమే ఇందుకు ఉదాహరణగా చెప్పుకొచ్చారు. అధికారులను కొనుగోళ్ళ శాతం తగ్గడానికి గల కారణాలను అడగడం విడ్డూరంగా ఉందన్నారు. నిరుద్యోగ సమస్య తీవ్రతరమవుతున్న తరుణంలో ఇప్పటివరకు ఒక్క పరిశ్రమ నెలకొల్పకపోవడం ముఖ్యమంత్రి చేతకాని తనానికి నిదర్శనమన్నారు. పక్క రాష్ట్రాల్లో అభివృద్ధి పరుగులు తీస్తుంటే మన రాష్ట్రంలో ఎలాంటి అభివృద్ధి జరగలేదన్నారు. కొత్తగా రోడ్లుగాని మరమ్మత్తులుగాని చేపట్టలేదనారు. దేశంలోని అన్ని రాష్ట్రాలలో కన్నా మన రాష్ట్రంలో పెట్రోల్ డీజిల్ ధరలు రూ.10లు అధికంగా ఉందన్నారు. విశాఖ భూ కుంబకోణంలో దోషులపై వెంటనే చర్యలు తీసుకోవాలని, లేని పక్షంలో ముఖ్యమం త్రి పదవికి రాజీనామా చెయాలని కర్నాటి డిమాండ్ చేశారు. ఈసమావేశంలో నాయకులు నరశింహులు నాయుడు, గిరికుమార్ గౌడ్, కుప్పా లక్ష్మీ ప్రసన్న తదితరులు పాల్గొన్నారు.

## జగనన్న జనవరి నుండి పెన్షన్ పెంచబోతున్నాడు



**బుచ్చి అక్టోబర్ 31 ప్రభాతవార్త** రాష్ట్రంలో ఎంతో ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న గడగడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో 46 వ రో జుకు చేరుకుందని కోవూరు శాసనసభ్యులు నల్లపరెడ్డి ప్రసన్న కుమార్‌రెడ్డి తెలిపారు. పురంధర పురం గ్రామంలో ఇంటింటికి తిరిగి ప్రజలకు సంక్షేమ కార్యక్రమాల గురించి వివరించారు. ప్రతి ఇంటికి వెళ్లి అవ్వాతాతలను అ ప్యాయతగా పలకరించి జనవరి నుండి మీ మనుమడు పెన్షన్ పెంచబోతున్నాడని చెప్పి వారిని ఆనందింప చేస్తు కార్య క్రమాన్ని ముందుకు సాగుతున్నారు. ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి పార్టీలకు అతీతంగా సంక్షేమపథకాలు అమలు చేస్తున్నాడని ఆయన తెలిపారు. ఈకార్యక్రమంలో యర్రంరెడ్డి గోవర్ధన్‌రెడ్డి, జొన్నవాడ దేవస్థానం ఛైర్మన్ పుట్టా సుబ్రమణ్యంనాయుడు , మండల పార్టీ కన్వీనర్ చెర్లో సతీష్‌రెడ్డి, బుచ్చిరెడ్డిపాళెం నగరపాలక పంచాయితీ ఛైర్‌పర్సన్ మోర్ల సుప్రజ, ఎంపిపి మన్నెపల్లి శ్రీనివాసులు, ఎంపిడిఓ నరసింహారావు, వైసిపి నాయకులు మోర్ల మురళీ ,కౌన్సిలర్లు షేక్ షకిలాబేగం, నాగరాజు, చీర్ల ప్రసాద్, కంతా అనంతమ్మ, శ్రీనివాసులు, లక్ష్మీ, డాక్టర్ అల్లాబక్షు, పలుశాఖల అధికారులు, సచివాలయ సిబ్బం ది, వాలింటర్లు పాల్గొన్నారు.

## పవన్ కలాణ్‌ను విమర్శిస్తే ఖబడ్దార్




**నెల్లూరు అక్టోబర్ 31 ప్రభాతవార్త-విద్య** తమ అధినాయకుడు పవన్ కల్యాణ్‌ను విమర్శించినా, ఆయన జోలికి వచ్చినా చెప్పుతోనే సమాధానం చెబుతామని జనసేన జిల్లా ప్రధాన కార్యదర్శి గనుకుల కిషోర్, నాయకులు కొట్టే వెంకటేశ్వర్లు వైసిపి నాయకులను హెచ్చరించారు. సోమవారం స్దానిక ఆపార్టీ ప్రధాన కార్యాలయం ఎదుట వైసిపి కాపు ఎమ్మెల్యేల తీరుపై నిరసన కార్యక్రమం చేపట్టారు. ఈసందర్బంగా వారు మాటాడుతూ అనవసరంగా పవన్ జోలికి వస్తే చెప్పుతోనే సమాధానం చెబుతాం, ఖబడ్దార్ అంటూ హెచ్చరించారు. కాపు ఎమ్మెల్యేలు బానిసలుగా వ్యవహరిస్తున్నారని ఆరోపించారు. తమ నాయకుడు పవన్ కల్యాణ్ ప్రభుత్వ తప్పిదాలను ప్రశ్నిస్తే కాపు సామాజిక వర్గానికి చెందిన నాయకులు పవన్‌ను దుర్భాషలాడడం సరికాదనారు. వైసిపి నాయకులు కాపుల సమస్యలను పరిష్కరించే దిశగా వ్యవహరించలేదనారు. కాపులకు బిసిలుగా గుర్తిస్తామని, సంవత్సరానికి రెండువేల కోట్లు కేటాయిస్తామన జగన్‌ను ప్రశ్నించే ధైర్యం లేదని విమర్శించారు. రానున న రోజుల్లో వైసిపి కాపు ఎమ్మెల్యేలు కాపుల ఆగ్రహానికి గురికాక తప్పదని హెచ్చరించారు. ఈ నిరసన కార్యక్రమంలో వీర మహిళా విభాగం కార్యదర్శి కోలా విజయలక్ష్మి, నాయకులు సుభాషిణి, డి. అనీల్, కిరణ్, సుమంత్, సురేష్, సతీష్, అజయ్, శ్రీకాంత్, శివ, సురేష్, హరికృష్ణ, రమణ తదితరులు పాల్గొన్నారు.

## ప్రకాశంజిల్లా జట్టుపై జిల్లా ఏపిఆర్‌ఎస్‌ఏ జట్టు గెలుపు



**నెల్లూరు కలెక్టరేట్, అక్టోబరు 31 ప్రభాతవార్త** ఆంధ్రప్రదేశ్ రెవెన్యూ సర్వీసెస్ అసోసియేషన్ (ఏపిఆర్‌ఎస్‌ఏ) ఆధ్వర్యంలో జరుగనున్న రాష్ట్రస్దాయి క్రీడాపోటీలకు సంబంధించి గురువారం జోన్-3 (నెల్లూరు, ప్రకాశం, గుంటూరు) ఉద్యోగుల మధ్య జరిగిన క్రికెట్ పోటీలలో నెల్లూరుజిల్లా ఏపిఆర్‌ఎస్‌ఏ జట్టు విజయం సాధించింది. నవంబరు 11, 12,13 తేదీలలో గుంటూరులోని నాగార్జున యూనివర్శిటీలో ఏపిఆర్‌ఎస్‌ఏ ఆధ్వర్వంలో రాష్ట్రస్థాయి క్రీడా సాంస్కృతిక పోటీలు జరుగనున్నాయి. ఇందులో భాగంగా ప్రకాశంజిల్లా కేంద్రమైన ఒంగోలులో సోమవారం జోన్-3కి సంబంధించి జరిగిన క్రికెట్ పోటీలలో ప్రకాశంజిల్లా జట్టుపై నెల్లూరుజిల్లా ఏపిఆర్‌ఎస్‌ఏ జట్టు విజయం సాధించడం గమనార్హం. గురువారం గుంటూరులో జరిగిన క్రికెట్ పోటీలలో గుంటూరుజిల్లా జట్టుపై నెల్లూరుజిల్లా జట్టు విజయం సాధించిన విషయం విదితమే. తాజాగా జోన్‌లోని మరో జిల్లా అయిన ప్రకాశంజిల్లా జట్టుపై కూడా విజయం సాధించిన జిల్లా జట్టు రాష్ట్రస్దాయి పోటీలలో ఆడేందుకు ఎంపికైంది. ఈ సందర్బంగా ఏపిఆర్‌ఎస్‌ఏ జిల్లా అధ్యక్షులు అల్లంపాటి పెంచలరెడ్డి మాట్లాడుతూ జోన్‌లోని గుంటూరు, ప్రకాశంజిల్లాల జట్టుపై విజయం సాధించిన నేపధ్యంలో రాష్ట్రస్దాయి పోటీలలో పాల్గొనేందుకు నెల్లూరుజిల్లా జట్టు ఎంపికకావడం గర్వకారణమన్నారు. రెవెన్యూ క్రీడలు రెవెన్యూ ఉద్యోగుల మానసిక, శారీరక ఆరోగ్యానికి ఎంతగానో ఉపయోగపడ్తాయని.. అన్ని జిల్లాల రెవెన్యూ ఉద్యోగుల మధ్య సత్సంబంధాలు మెరుగుపరచేందుకు దోహదపడ్తాయన్నారు. జిల్లాకు సంబంధించి రెవెన్యూ క్రీడలకు పూర్తి సహాయసహకారాలు అందిస్తున్న కలెక్టర్, జేసీ, డిఆర్వో, ఆర్‌డిఓలకు జిల్లాలోని రెవెన్యూ ఉద్యోగుల తరపున కృతజ్ఞతలు తెలియజేస్తున్నామన్నారు.

## కుష్ఠువ్యాధిపై సమీక్షా సమావేశం



**నెల్లూరు అక్టోబర్ 31, ప్రభాతవార్త-వైద్యం** నవంబరు 15 నుంచి డిసెంబర్ 5వరకు కుష్ఠువ్యాధిపై ఇంటింటి సర్వే నిర్వహిస్తున్న తరుణంలో దానిపై సోమవారం డీఎంహెచ్ఓ కార్యాలయం ప్రాంగణంలో ఉన్న కుష్ఠువ్యాధి కార్యాలయంలో సమీక్షా సమావేశాన్ని అన్ని సెక్టార్ల డిపిఎంఓలకు నెలసరి సమీక్షా సమావేశం జరిగింది. ఈ సందర్భంగా జిల్లా లెప్రసీ, ఏయిడ్స్, టీబీ అధికారి జివి.ప్రసాద్ మాట్లాడుతూ ప్రతి ఒక్కరు ఇంటింటికి వెళ్ళి లెప్రసి సర్వేని తప్పనిసరిగా నిర్వహించాలన్నారు. దాగి ఉన్న లెప్రసీ క్రొత్త కేసులను గుర్తించాలని ఆశా, మగ వాలంటీర్లు కలిసి లెప్రసీ సర్వే చేయాలన్నారు. డిఎన్‌టిఎంఓ డాక్టర్ పవిత్ర మాట్లాడుతూ పిహెచ్‌సీల్లో ఉన్న ఎన్ఎల్ఈపి రికార్డులను అప్‌డేట్ చేసుకోవాలని తెలిపారు. అనుమానిత లెప్రసి కేసులు ఎక్కువగా నమోదు చేయాలన్నారు. అంగవైకల్యం ఉన్న వారిని గుర్తించి వారికి వచ్చే పింఛనులు అందుతున్నాయో లేదో ప్రతి డిపిఎంఓలు చూడాలని ఆదేశించారు. ఈ సమీక్షలో టిహెచ్‌డబ్ల్యూఏడి మెడికల్ ఆఫీసర్ డాక్టర్ కనకాద్రి, జిల్లా కోఆర్డినేటర్ సతీష్, డిపిఎంఓ బివి.సుబ్బయ్య, ఎన్‌వీఏ.ప్రసాద్‌ఆచారి, పిఎంఓ మల్లమ్మలు పాల్గొన్నారు.

## ఓటర్ల జాబితాలో అవకతవకలపై దృష్టి సారించాలి



**నెల్లూరు అక్టోబర్31, ప్రభాతవార్త- వైద్యం** ప్రస్తుతం వున్న ఓటర్ల జాబితాను క్షుణ్ణంగా పరిశీలించి అవకత వకలపై ప్ర త్యేక దృష్టి సారించాలని టిడిపి జాతీయ ప్రధాన కార్యదర్శి బీద రవిచంద్ర నాయ కులకు, కార్యకర్తలకు పిలుపునిచ్చారు. నెల్లూరులోని తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో సోమవారం కావలి నియోజ కవర్గ ఇన్‌చార్జ్ మాలేపాటి సుబ్బానాయుడు, ముఖ్యనాయకులతో సమీక్షా సమావేశాన్ని నిర్వహించారు. ఈ సమా వేశంలో రవి చంద్ర మాట్లాడారు. ఓటరు వెరిఫికేషన్ పూర్తి స్థాయిలో చేయాలన్నారు. ఇప్పటి నుంచే టిడిపి నాయకులు, కార్యకర్తలు అంకితభావంతో పనిచేయాల్సి న అవసరం ఎంతైనా వుందన్నారు. ఓటర్ల జాబి తాలోని అవకతవకల్ని గుర్తించి జాబితాను సిద్ధం చేయాలన్నారు. అధికారుల దృష్టికి తీసుకెళ్తామన్నారు. ప్రకాశం, నెల్లూరు, చిత్తూరు జిల్లాల తూర్పురాయలసీమ పట్టభద్రుల ఎమ్మెల్సీ అభ్యర్దిగా డాక్టర్ కంచర్ల శ్రీకాంత్ గెలుపుకు కృషి చేయాలన్నారు. ప్రస్తుతం జరుగుతున్న ఓటరు నమోదు ప్రక్రియలో భాగంగా తెలుగుదేశం పార్టీ నియమించిన క్లస్టర్ ఇన్‌చార్జులు, యూనిట్ ఇన్‌చార్జులు, బూత్ కన్వీనర్లు చురుగ్గా పా ల్గొని ఓటరు నమోదు ప్రక్రియను వేగవంతం చేయాలన్నారు. రానున్న ఎన్నికలలో తెలుగుదేశం పార్టీ తిరిగి అధికారంలోకి వచ్చేలా పాటుపడాలన్నారు. ఈ సమావేశంలో టిడిపి పొలిట్ బ్యూరో సభ్యులు, మాజీ మంత్రి సోమిరెడ్డి చంద్రమోహన్‌రెడ్డి మాట్లాడుతూ కావలి నియోజకవర్గంలో పెండింగ్‌లో వున్న కమిటీలను వెంటనే పూర్తి చేయాలన్నారు. టిడిపి పార్టీ సభ్యత్వ నమోదును కూడా పూర్తి స్థాయిలో చేయాలన్నారు. రానున్న ఎన్నికలలో నారాచంద్రబాబునాయుడు ముఖ్యమంత్రిగా గద్దెనెక్కించేందుకు ప్రజలు సిద్ధంగా వున్నారన్నారు. అందుచేత టిడిపి నాయకులు, కార్యకర్తలు కష్టపడి పార్టీ విజయానికి కృషి చేయాలన్నారు. కావలి నియోజ కవర్గంలోని అన్ని మండలాల అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు, రాష్ట్ర, జిల్లా, నియోజకవర్గ ముఖ్యనాయకులు, అన్ని అనుబంధ సంఘాల అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు, పార్టీ ముఖ్యనేతలు పాల్గొన్నారు.

## నడక వ్యాయామంతో వ్యాదులు దూరం




**నెల్లూరు అక్టోబర్ 31 ప్రభాతవార్త-విద్య** నడక వ్యాయామంతో వ్యాదులు దూరమవుతాయని విఆర్‌సి వాకర్స్ అసోసియేషన్ అధ్యక్షులు నేతాజీ సుబ్బారెడ్డి పేర్కొన్నారు. సోమవారం స్దానిక విఆర్ కళాశాల మైధానంలో జరిగిన వాకర్స్ సభ్యుల నడక పోటీలలో గెలుపొందిన విజేతలకు ఆయన బహుమతులు ప్రధానం చేశారు. ఈసందర్బంగా సుబ్బారెడ్డి మాట్లాడుతూ 1986లో వాకర్స్ అసోసియేషన్‌ను విశాఖకు చెందిన ఆళ్వార్‌దాస్ ప్రారంబించడం జరిగిందన్నారు. అంచలంచలుగా ఎదిగి నేడు ప్రపంచవ్యాప్తంగా 1400 క్లబ్‌లు ఏర్పాటు చెయ్యడం జరిగిందన్నారు. ఆరోగ్యమే మహాభాగ్యం అన్న నినాదంతో వాకర్స్ అసోసియేషన్ ప్రోత్స హిస్తున్నదని, ఆళ్వార్ 92వ జయంతిని పురస్కరించుకుని నడక పోటీలను నిర్వహించామన్నారు. ఈపోటీలలో గెలుపొందిన విజేతలకు బహుమతులు అందించడం జరిగిందని చెప్పారు. ప్రధమ బహుమతి వి. లెనిన్‌బాబు గెలుపొందగా రెండవ బహుమతి షేక్ హమీద్ బాషా, తృతియ బహుమతి కె.కృష్ణయ్యలు కైవసం చేసుకున్నారు. ఈకార్యక్రమంలో సభ్యులు గూడూరు లక్షణ కుమార్‌రెడ్డి, బలరామయ్య నాయుడు, రాఘవరెడ్డి, వెంకటాద్రి, సుభాష్, భారతి, రఘురాం తదితరులు పాల్గొన్నారు.

## కలెక్టరేట్ స్పందనకు అర్జీల వెల్లువ



**నెల్లూరు కలెక్టరేట్, అక్టోబరు 31 ప్రభాత వార్త** జిల్లా కలెక్టరేట్ ఆవరణంలోని తిక్కన ప్రాంగణంలో సోమవారం కలెక్టర్ కేవీఎన్‌చక్రధర్‌బాబు ఆధ్వర్యంలో సోమవారం జరిగిన స్పందన కార్యక్రమానికి అర్జీలు వెల్లువలా వచ్చాయి. వ్యక్తిగత సమస్యలు పరిష్కరించాలని.. సామూహిక సమస్యలు పరిష్కరించాలని కోరుతూ జిల్లా నలుమూలల నుండి వచ్చిన అర్జీదారులు అధికారులకు వినతి పత్రాలు అందజేశారు. కలెక్టర్‌తోపాటు జాయింట్ కలెక్టర్ రోణంకి కూర్మనాథ్ కూడా ప్రజల నుండి వినతి పత్రాలు స్వీకరించి సంబంధిత అధికారులకు వాటి పరిష్కారంపై దిశానిర్దేశం చేశారు. కాగా ఈ కార్య క్రమంలో ట్రైనీ కలెక్టర్ విధ్యాధరి, నుడా వైస్‌ఛైర్మన్ బాపిరెడ్డి, తెలుగుగంగ ప్రాజెక్ట్ కలెక్టర్ ఎంవీసుధాకర్, జిల్లా పరిషత్ సీఈఓ చిరంజీవి, డిపిఓ ఎం.ధనలక్ష్మి, డిఆర్‌డిఏ, డ్వామా, మెప్మా, ఏపీఎంఐపీ ప్రాజెక్ట్ డైరక్టర్లయిన కేవీసాంబశివారెడ్డి, వెంకట్రావ్, రవీంద్ర, డీటీసీ చందర్, జలవనరులశాఖ ఎస్‌ఈ కృష్ణమో హన్, దేవాదాయశాఖ అసిస్టెంట్ కమీషనర్ పోరెడ్డి శ్రీనివాసులరెడ్డి, జిల్లా ఉపాధికల్పనాధికారి అందే సురేష్‌కుమార్, బీసీసంక్షేమశాఖాధికారి వెంకటయ్య, దివ్యాంగుల సంక్షేమశాఖఏడి రాజకుమారి పాల్గొన్నారు.

**ఆర్‌టీసీలో జీతాలిప్పించాలంటూ వినతి** రాష్ట్ర రోడ్డురవాణాసంస్థకు సంబందించిన ఆన్‌లైన్ బస్‌పాస్ కౌంటర్‌లో పనిచేస్తున్న తమకు ఏడు నెలలుగా రావాల్సి న జీతాలిప్పించాలని కోరుతూ అక్కడి ఉద్యోగులు స్పందనకు వినతిపత్రం అందజేశారు. తమకు ఇస్తున్న జీతం నెలకు కేవలం రూ. 6 నుండి రూ. 7 వేలు మాత్రమేనన్న వారు ఏడు నెలలుగా అదీ ఇవ్వకపోతుండడంతో కుటుంబాలతో సహా ఇబ్బందులు పడుతున్నామన్నారు. సంబంధిత కాంట్రాక్టర్ నుండి ఆ జీతాల్పించాలని వారా వినతిపత్రంలో కలెక్టర్‌ను కోరారు.

**ధాన్యం డబ్బులిప్పించాలంటూ వినతి** ధాన్యం డబ్బులిప్పించాలని కోరుతూ విడవలూరు మండలానికి చెందిన గోపాల్, అంకయ్య, మోహన్ తదితర రైతులు స్పందనకు వినతిపత్రం అందజేశారు. ఏప్రిల్ నెలలో ప్రభుత్వానికి ధాన్యం తోలిన తమకు ఇంతవరకు అందుకు సంబంధించిన నగదు రాలేదని ఆ వినతిపత్రంలో పేర్కొన్న వారు ఇకనైనా ఆ డబ్బులిప్పించాలన్నారు.

**వక్ఫ్‌భూములు కాపాడాలంటూ వినతి** నెల్లూరురూరల్ పరిధిలోని అంబాపురంలో వున్న 11 ఎకరాల వక్ఫ్‌భూమిని కాపాడాలని కోరుతూ ముస్లీమ్ ప్రజాసంఘాల సమాఖ్య ప్రతినిధులు స్పందనకు వినతిపత్రం అందజేశారు. విలువైన 11 ఎకరాల వక్ఫ్‌భూమిని విక్రయించే ప్రయత్నాలు జరుగుతున్నాయని ఆ వినతిపత్రంలో పేర్కొన్న వారు వక్ఫ్‌భూముల వద్ద నోటీస్‌బోర్డులు ఏర్పాటుచేయాలన్నారు.

**భూఆక్రమణకు పాల్పడ్డవారిపై చర్యలకు వినతి** బుచ్చిరెడ్డిపాలెంలో బాంబేరోడ్డు సమీపంలో ఆశ్రమానికి చెందిన స్దలాన్ని ఆక్రమించిన వారిపై చర్యలు తీసుకోవాలని కోరుతూ బిజెపినేత-నమామిగంగే రాష్ట్ర ప్రముఖ్ మిడతల రమేష్ స్పందనకు వినతిపత్రం అందజేశారు. సుబ్బరామయ్యస్వామి ఆశ్రమ నిర్మాణం కోసం పాతికేళ్ళ క్రితం కొనుగోలు చేసిన రూ. కోటిన్న విలువైన స్దలం ఆక్రమణ నుండి విడిపించాలన్నారు.

**భూమిని కబ్జా చేశారంటూ ఫిర్యాదు** ప్రభుత్వం తనకు ఇచ్చిన భూమిని కౌలుకు తీసుకున్న వ్యక్తే ఆక్రమించాడని కలువాయి మండలం యదనపర్తికి చెందిన కాలేషా స్పందనకు ఫిర్యాదు చేశారు. 1977లో సీజెఎఫ్‌ఎస్ కింద తనకు అందజేసిన 1.59 ఎకరాల భూమిని కౌలుకు తీసుకున్న వ్యక్తే తహసీల్దార్ సహకారంతో అడంగల్, 1బీలో కూడా తన పేరు ఎక్కించుకున్నాడని ఆ వినతిపత్రంలో పేర్కొన్న కాలేషా తన భూమిని తనకు ఇప్పించాలని ఆ వినతిపత్రంలో కోరారు.

**ఉపాధి ఫీల్డ్‌అసిస్టెంట్‌పై ఫిర్యాదు** కలువాయి మండలం కేశమనేనిపల్లి పంచాయితీలో మజారా గ్రామమైన తిరుమలపాడులో ఉపాధిహామీపథకం ఫీల్డ్ అసిస్టెంట్ పలు అవకతవకలకు పాల్పడున్నాడంటూ ఆ గ్రామస్థులు స్పందనకు ఫిర్యాదు చేశారు. జేసీబీతో పనులు చేయిస్తూ కూలీల పేర్లతో డబ్బులు డ్రా చేసుకుంటున్నాడన్న వారు దీనిపై సమగ్ర విచారణ జరిపించాలని ఆ వినతిపత్రంలో కోరారు.